సాలూరులో ప్రతిష్టాత్మక
కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి
శంకుస్థాపన
సాలూరు నియోజకవర్గం, విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో 561.88 ఎకరాల్లో, రూ.834 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా.. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో నేడు శంకుస్థాపన..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

సాలూరులో ప్రతిష్టాత్మక
కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి
శంకుస్థాపన
అధికారంలోకి వచ్చిన 50 నెలల్లోనే వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ క్రింద గిరిపుత్రులకు మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా రూ.16,805.77 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206, పేజీలు : 10+4 వెల : 6.50

దశాబ్దాలుగా వెనుకబడ్డ ఉత్తరాంధ్ర ప్రాంతంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి, ఎందరో గిరిజనుల జీవితాల్లో విద్యా కుసుమాలు విరబూసేలా..

# సాలూరులో ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి

## శంకుస్థాపన

సాలూరు నియోజకవర్గం, విజయనగరం జిల్లా మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో **561.88** ఎకరాల్లో, రూ. **834** కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి, ఇతర మౌలిక వసతుల కల్పనకు కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా .. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో నేడు శంకుస్థాపన..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



శ్రీ. ధర్మేంద్ర ప్రధాన్
కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి శాఖామాత్యులు

సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లేఅవుట్ నమూనా





అధికారంలోకి వచ్చిన 50 నెలల్లోనే వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ క్రింద గిరిపుత్రులకు మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాలా రూ.**16,805.77** కోట్లు..

## గిరిజన ప్రాంతంలోనే సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ..

గిరిజన విశ్వ విద్యాలయం గిరిజన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలనే సత్సంకల్పంతో.. దత్తిరాజేరు మండలం మర్రివలసలో, మెంటాడ మండలం చినమేడపల్లి పరిధిలో భూసేకరణ.. ప్రభుత్వ భూమిని కేటాయించడంతో పాటు, ఇప్పటికే ఆయా గ్రామాల్లో యూనివర్సిటీకి భూములిచ్చిన రైతులకు రూ. 29.97 కోట్ల పరిహారం.. మౌలిక వసతుల కల్పనకు మరో రూ. 28.49 కోట్లతో అడుగులు వేగంగా వేయిస్తున్న జగనన్న ప్రభుత్వం..

## ఉత్తరాంధ్రకు మకుటాయమానంగా సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ

- గత ప్రభుత్వం విభజన హామీలో ఒకటైన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ అంశాన్ని గాలికొదిలేస్తే, ప్రత్యేక చొరవ తీసుకుని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతంలోనే విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తోంది మన జగనన్న ప్రభుత్వం..
- విశాఖపట్నం-రాయగడ జాతీయ రహదారికి సమీపంలో, విశాఖ-హౌరా రైల్వేలైన్ లోని విజయనగరం, గజపతి నగరం, బొబ్బిలి రైల్వేస్టేషన్లకు అందుబాటులో ఉండేలా, భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు సమీపంలో యూనివర్సిటీకి భూకేటాయింపు.. వర్సిటీకి అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా మరియు రోడ్డు కనెక్టివిటీని సమకూర్చిన జగనన్న ప్రభుత్వం.. శరవేగంగా నిర్మాణ పనులకు చర్యలు..
- సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఇంగ్లీష్, సోషియాలజీ, ట్రైబల్ స్టడీస్, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, జర్నలిజం, ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యూ, డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బోటనీ, కెమిస్ట్రీ, జియాలజీ, టూరిజమ్ అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్, బి.కామ్ లో ఒకేషనల్ తదితర 14 అకడమిక్ కోర్సులు అందుబాటులో.. స్కిల్ డెవలప్ మెంట్, ఒకేషనల్, జాబ్ ఓరియెంటెడ్ షార్ట్ టర్మ్ కోర్సులు అందించనున్న వర్సిటీ..
- గిరిజన తెగల వ్యక్తిగత, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందించనున్న యూనివర్సిటీ..
- 2019 నుండి విజయనగరం జిల్లా కొండకారకంలోని ఆంధ్రా యూనివర్సిటీ పాత పీజీ క్యాంపస్ భవనాల్లో వర్సిటీ తరగతులను నిర్వహిస్తున్న జగనన్న ప్రభుత్వం.. ప్రస్తుతం అక్కడ విద్యనభ్యసిస్తున్న 385 మంది విద్యార్థులు.



## కేవలం 50 నెలల్లో గిరిజన సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేసిన విప్లవాత్మక కార్యక్రమాలు..

- అర్హులైన ఎస్టీ కుటుంబాలకు 2 ఎకరాల భూమి ఇస్తూ ఇప్పటికే 1.54 లక్షల మంది గిరిజనులకు 3.23 లక్షల ఎకరాల్లో అన్ని హక్కులతో కూడిన RoFR పత్రాల పంపిణీ..
- రూ. 410.11 కోట్లతో 4.58 లక్షల మంది ఎస్టీ కుటుంబాలకు జూలై, 2019 నుండి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్..
- గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా 37 మండలాలతో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం పేరుతో 2 కొత్త జిల్లాల ఏర్పాటు..
- పార్వతీ పురం, పాడేరులలో రూ.1,000 కోట్లతో 2 మెడికల్ కాలేజీలు.. 300 మెడికల్ సీట్లతో నాణ్యమైన వైద్య సేవలు.. గిరిజనుల ఆరోగ్య సమస్యలపై పరిశోధనలకు పెద్దపీట..
- గిరిజనుల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రతి ITDA పరిధిలో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉండేలా రూ. 246.30 కోట్లతో పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట, పార్వతీపురంలో, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం, ఏలూరు జిల్లాలోని బుట్టాయిగూడెం, ప్రకాశం జిల్లాలోని దోర్నాలలో 5 గిరిజన మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్ల నిర్మాణం..
- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం పలాసలో రూ.50 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం, గిరిజన ప్రాంతాల్లో 24/7 వైద్య సౌకర్యం..
- ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో గిరిజనులకు వారి గ్రామంలోనే మెరుగైన వైద్యం..
- 105.32 ఎకరాల్లో రూ.153.85 కోట్లతో కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాల..
- కనీసం 500 జనాభా ఉన్న ప్రతి తండా/ గూడెంను పంచాయతీగా వర్గీకరిస్తూ, గిరిజన ప్రాంతాల్లో 165 గ్రామ పంచాయతీలు ఏర్పాటు.. గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకే 100 శాతం రిజర్వేషన్..
- ఎస్టీలకు గ్రామ, వార్డు సచివాలయాలు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్, వాలంటీర్లు, ఆర్టీసీ, వైద్య రంగాలలో మొత్తం 41,195 ఉద్యోగాల కల్పన..
- 7,921 మంది గిరిజన లబ్ధిదారులకు రూ.145.37 కోట్ల వైఎస్సార్ బీమా పరిహారం చెల్లింపు..
- వైఎస్సార్ రైతు భరోసా సాయం క్రింద 3,40,503 మంది ఎస్టీ రైతులకు రూ.2,089 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద 92,797 మందికి రూ.71 కోట్లు, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలు క్రింద 1,83,025 మందికి రూ. 48.26 కోట్లు, డా॥ వైఎస్సార్ ఉచిత పంటల బీమా క్రింద 70, 618 మందికి రూ.107 కోట్ల ఆర్థిక సాయం అందించిన జగనన్న ప్రభుత్వం..
- గిరిజన సంక్షేమాభివృద్ధికి రాష్ట్రస్థాయిలో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు..
- చిన్నారుల భవిష్యత్ కోసం మన బడి నాడు నేడు క్రింద తొలి దశలో రూ.140 కోట్లతో 352 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన.. రెండో దశలో రూ.103.39 కోట్లతో 358 గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు..
- మన జగనన్న ప్రభుత్వంలో రూ. 4,256 కోట్లతో 3,82,061 మంది ఎస్టీలకు గడపవద్దనే ఒక్కొక్కరికీ నెలకు రూ. 2,750 చొప్పున పెన్షను.. రూ. 3,537.40 కోట్ల విలువైన 1,41,496 ఇళ్ల పట్టాల పంపిణీ.. రూ. 530.31 కోట్ల విలువైన 1,03,839 ఇళ్ల నిర్మాణం..
- దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వంలోని అన్ని నామినేటెడ్ పదవుల్లో, అన్ని నామినేటెడ్ పనుల్లో 50 శాతం చొప్పున రిజర్వేషన్లు..
- 50 నెలల కాలంలోనే మొదట ఒక ఎస్టీ సోదరికి, తర్వాత ఒక ఎస్టీ సోదరుడికి ఉప ముఖ్యమంత్రిగా స్థానం..

శ్రీ. బొత్స సత్యనారాయణ, రాష్ట్ర విద్యా శాఖామాత్యులు | గిరిజన సంక్షేమమే జగనన్న ప్రభుత్వ ధ్యేయం | శ్రీ. పీడిక రాజన్న దొర, ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 25 ఆగష్టు, 2023 ఉదయం 11 గంటలకు సాలూరులో "కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయానికి శంకుస్థాపన" కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



బ్రిక్స్ సమ్మిట్‌లో ఉన్న ప్రధాని మోదీ గురువారం స్థానిక పత్రికలలో వచ్చిన చంద్రయాన్ వార్తలను బ్రెజిల్ అధ్యక్షుడితో కలిసి ఆసక్తిగా పరిశీలిస్తున్న దృశ్యం

### ప్రిగోజిన్ మృతి ఘటన..
## 30 సెకన్ల ముందు వరకూ అంతా సవ్యంగానే!

**మాస్కో, ఆగస్టు 24:** రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై తిరుగుబాటు చేసి ఆపై వెనక్కి తగ్గిన ప్రైవేట్ సైన్యం వాగ్నర్ గ్రూప్ అధినేత యెవ్‌గెనీ ప్రిగోజిన్ మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఆయన ప్రయాణించిన ఎంబ్రేర్ లీగసీ 600 ఎగ్జిక్యూటివ్ జెట్ కుప్పకూలిన విషయం విదితమే. అయితే ప్రమాదానికి 30 సెకన్ల ముందు వరకూ ఈవిమానంలో ఎలాంటి సాంకేతిక సమస్య తలెత్తలేదని ఫ్లైట్ ట్రాకింగ్ డేటా ప్రకారం తెలు స్తోంది. చివరి క్షణాల్లో ఆ విమానం ఒక్కసారిగా కుప్పకూలినట్లు సమాచారం. ఫ్లైట్‌రాడార్ 24 సమాచారం ప్రకారం, 'బుధవారం సాయంత్రం 6.11 గంటల సమయంలో ఎంబ్రేర్ లీగసీ 600 నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు ట్రాన్స్‌మిటింగ్ పొజిషన్ డేటా ఆగిపోయింది. అయితే జెట్ నుంచి మరో 9 నిమిషాలపాటు మిగతా సమాచారం బదిలీ అయింది. విమానం 28వేల అడుగుల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి ఎత్తు క్షణానికోసారి వేగంగా మారిపోయింది. ఒకదశలో 30వేల అడుగుల ఎత్తుకు వెళ్లింది. కేవలం 30 సెకన్లలోనే విమానం 28వేల అడుగుల ఎత్తు నుంచి 8వేల అడుగులకు పడిపోయింది. ఆ తర్వాత కొద్ది సెకన్లకే విమానం కుప్పకూలింది. ఫ్లైట్ రాడార్24 ప్రతినిధి పెటెరెనెక్ మాట్లాడుతూ, 'ఈ ప్రమాదం క్షణాల్లో జరిగిపో యింది. విమానం ఉన్నట్టుండి నిలువుగా కిందకు వచ్చింది. 30 సెకన్ల ముందు వరకు కూడా ఈ విమానంలో సమస్య ఉన్నట్లు ఎలాంటి సంకేతాలు రాలేదు' అని తెలిపారు. పొగలు వెలువరిస్తూ విమానం వేగంగా కిందకు వచ్చి కూలిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ప్రమాదంలో ప్రిగోజిన్‌తో సహా మొత్తం 10 మంది దుర్మరణం చెందినట్లు రష్యా ఫెడరల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీ వెల్లడించింది. ఇందులో ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బంది ఉన్నారు.ప్రిగోజిన్‌తో పాటు, వాగ్నర్ గ్రూప్ సెకండ్-ఇన్ కమాండ్ దిమిత్రి ఉత్కిన్ కూడా ఈ ఘటనలో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ప్రైవేట్ జెట్ విమానం మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇప్పటి వరకు 8 మృతదేహాలను గుర్తించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు రష్యా ప్రకటించింది.

## సెప్టెంబరు మూడవ వారంలో అసెంబ్లీ సమావేశాలు

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ సమావేశాలు సెప్టెంబరు మూడవ వారంలో జరుగున్నాయి, ఆ నెల 18,20 తేదీలో ఈ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి,అయిదు రోజుల నుంచి 10 రోజుల పాటు ఈ సమావేశాలు జరుగుతాయనేది ప్రాథమిక సమావేశం, ఈ సమావేశాలకు ముందస్తు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.సమావేశాలకు సంబంధించి ఆయా ప్రభుత్వ విభాగాలనుంచి దస్త్రాలు పంపాలని ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# 'సంక్షేమం'లో అగ్రస్థానం

≫ 2023 వరకు అమలైన వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి కారణాంతరాల వలన లబ్ది అందని 2,62,169 మంది రూ.216.34 కోట్లును సిఎం జగన్ నేరుగా లబ్ధిదారుల ఖాతా డిబిటి విధానంలో జమచేసారు.ఆ లబ్ధిదారులకు విడుదల చేసిన మొత్తాలకు భారీ చెక్కు నకలును ఆవిష్కరించారు.జగనన్న చేదోడు,వైఎస్సార్ మత్స్యకార భరోసా, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, వైఎస్సార్ కాపు నేస్తం సహ పలు పథకాలు ద్వారా లబ్ధిని జమకూర్చారు.జగన్నచేదోడు కింద 43,131 మందికి రూ.42,13,10,000లను, జబిని నేస్తం కింద 8,753 మందికి రూ.13,12,95,000.నేతన్న నేస్తం ద్వారా 267 మందికి రూ.64.08,00లు మత్స్యకార భరోసా ద్వారా 207 మందికి రూ.20,70,000లు,జగనన్న అమ్మఒడి ద్వారా 14,836 మందికి రూ.2,225,40.000లు,విద్యాదీవెన ద్వారా 32,77లమందికి రూ.26,66,00.000లు వసతి దీవెన ద్వారా 36,898మందికి రూ.32,13,00.000వైఎస్సార్ ఆసరా ద్వారా 16,717 మందికి రూ.36,01,56,051 కింద నేడు డిబిటి ద్వారా లబ్ది అందింది,రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం నేడు రూ.216.33,73,051 మందికి ప్రయోజనం లభిస్తోంది.ఈ కార్యక్రమానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లా కలెక్టర్లు, ఇన్‌ఛార్జిమంత్రులు, లబ్దిదారు లతో సిఎం జగన్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు.అర్హత ఉన్న ఏ ఒక్కరు సంక్షేమ పథకం అందక నష్టపోకూడదన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఏ మంచి పనిచేసినా వక్రీకరిస్తున్నామన్నారు.ప్రతిదీ పాజిటివ్ తీసుకుందామ న్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే మన్నల్ని మనం సరిదేసుకుందామన్నారు. అందులో వాస్తవం లేకపోతే ప్రెస్‌మీట్ పెట్టి గట్టిగా తిట్టదన్నారు.మన తప్పు ఉంటే సరిదిద్దుకుందామన్నారు.అలా చేయకపోతే ప్రజల్లో రాంగ్ మేసేజ్ పోతుందన్నారు. నాలుగేళ్లలో లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.647 కోట్లు జమచేసారు.గత ప్రభుత్వంలో ఏ పార్టీకని అడిగి పథకాలిచ్చేవారు.ఎందుకు లేకుండా గత ప్రభుత్వం ఏ పథకం ఇవ్వలేదు, సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంబంధిత లబ్ది చేకూరుస్తున్నామన్నారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో అర్హత ఉండి, సంక్షేమ పథకాలు అందని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామన్నారు.అలా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను పరిశీలించి ఏటా రెండుసార్లు లబ్దిని చేకూర్చుతున్నామని తెలిపారు.ప్రతి ఏటా జూలై, డిసెం బరుల్లో ఆయా పథకాలకు సంబంధించి లబ్దిదారులకు వారి ఖాతాల్లో జమచేస్తామన్నారు.కొత్తగా వైఎస్సార్ పెన్షన్ కానుక కింద 2,99,085 మంది లబ్దిదారులను ఎంపిక చేసామన్నారు. వివిధ కారణాల వల్ల పథకాలు అందుకోలేకపోయిన వారికి అవకాశం కల్పించామని పలు పర్యాయాలు ఈ కార్యక్రమంలో సిఎం జగన్ స్పష్టం చేసారు.అర్హత ఉండి కుడా లబ్ది పొందక పోతే మరో దరఖాస్తు చేసుకోవాలన్నారు.పథకాల మంజూరులో కులం,మతం,పార్టీ,వర్గం, రాజకీయాలు చూడటం లేదన్నారు.అర్హత ఒక్కటే ప్రాతిపదికగా తీసు కుంటున్నామన్నారు. ఈ ప్రాతిపదికనే అర్హులైన అఖ్య తెలుగులను సంక్షేమ పథకాలు తడుతున్నామన్నారు. ప్రజా సంతృప్తే తమ ఆత్మ విశ్వాసాన్ని మరింత పెంచుతుందన్నారు.గత ప్రభుత్వానికి,తమ ప్రభుత్వానికి పాలనలో తేడాను ప్రజలు గమనించాలన్నారు.ఇచ్చిన తాము నవరత్నాల పాలన ఇస్తామన్న మాటకు కట్టుబడి చేస్తున్నామన్నారు. టిడిపి హయంలో ఎన్నికలకు రెండు నెలల ముందు పెన్షన్‌దారులకు రూ.1000 పెంచా రన్నారు. వారు ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు టిడిపి హాయంలో 39లక్షల మందికి రూ.400కోట్లు ఇచ్చేవారన్నారు.తమ ప్రభుత్వం హయంలో మొత్తం పెన్షన్‌దారుల సంఖ్య 64లక్షల 27వేలకు చేరుకుందన్నారు.ప్రస్తుతం పెన్షన్ మొత్తాన్ని రూ.2750లు ఇస్తున్నామన్నారు.ఈమొత్తాన్ని వచ్చే జనవరి నుంచి రూ.3000లకు పెంచబోతున్నారుకూడ ప్రతి సంవత్సరం జూన్,డిసెంబరుల్లో అందరికీ ఏదైతే రెండు ధపాలు సంక్షేమ పథకాలు అందుకోలేని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారికి మంచి జరుగుతుందన్నారు. డిసెంబరు నుంచి మే వరకు అమలైన సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి లబ్దిపొందనివారికి జూన్‌లో,జూన్ నుంచి నవంబరు వరకు అర్హత ఉండి లబ్దిపొందని వారి డిసెంబరు ప్రయోజనాన్ని అందిస్తున్నారు.ఇది కుడా దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత పారదర్శకంగా సోషల్ ఆడిట్ కోసం గ్రామ,వార్డు సచివాలయాల్లో ఏకంగా జాబితాను ప్రకటిస్తున్నామన్నారు. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,గ్రామవార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్,బీసీ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతాము,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణదివ్వేది, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, బీసీ, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి జి.జయలక్ష్మి,హేండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ ముఖ్య కార్యదర్శి కె.సునీత, పౌర సంబంధాల కమీషనర్ హెచ్.అరుణ్‌కుమార్,హే ండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ కమీషనర్ ముదావత్ ఎం నాయక్, సెర్ప్ సీఇవో ఇంతియాజ్. గ్రామ,వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సీఎస్ మొహమ్మద్ దీవాన్ దీవన్, గ్రామ,వార్డు సచివాలచాల శాఖ డైరెక్టర్ జి.లక్ష్మీషా ఇతర అధికారులు పాల్గొన్నారు.



హిమాచల్‌ప్రదేశ్‌లోని కులుజిల్లాలో తీవ్రస్థాయిలో వచ్చిన వరదలకుపలు భవనాలు కూలిపోయిన దృశ్యం

### తెలుగు సినిమాలకు జాతీయ అవార్డు రావడం పట్ల
## గవర్నర్ జస్టిస్ నజీర్, సిఎం జగన్ హర్షం

**విజయవాడ, ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు చిత్రాలు జాతీయ అవార్డు రావడం పట్ల జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం జగన్ వేర్వేరు ప్రకటనల్లో అభినందనలు తెలిపారు.ఈ అద్భుతా లను సాధించిన అల్లు అర్జున్,ఆర్ఆర్ఆర్ టీమ్‌కు వారు అభినందనలు తెలిపారు.భారతీయ చలన చిత్ర రంగంలో ప్రతిష్ఠాత్మకంగా అవార్డులు తెలుగువారు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఉత్తమ నటుని అవార్డు లభించిన అర్జున్‌ను, కొండపోలం గీత రచయిత చంద్రబోస్‌ను,ఉత్తమ జనాదరణ పొందిన చలన చిత్రం ఆర్ఆర్ఆర్ టీమ్‌ను అభినందించారు.ఈ చిత్రం ఉత్తమ గాయకుడు, ఉత్తమ నేపథ్య సంగీతానికి,ఇతర సాంకేతిక అంశాల్లో అవార్డు సాధించడం అద్భుత మన్నారు. ఉత్తమ సంగీత దర్శకుని అవార్డు సాధించిన దేవి ప్రసాద్‌ను అభినందించారు.

## ఆ ఇంటికి వెళ్లేందుకు రాహుల్ గాంధీ నో!

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** అగ్రనేత రాహుల్‌గాంధీ ఎంపి సభ్యత్వాన్ని పునరుద్ధరించిన నేపథ్యంలో గతంలో ఆయన ఖాళీ చేసిన అధికారిక బంగ్లాను అధికారులు తిరిగి ఆయనకే కేటాయించారు. అయితే ఆ ఇంటికి వెళ్లేందుకు రాహుల్ నిరాకరించినట్లు తెలుస్తోంది. తన పాత బంగ్లాకు వెళ్లబోనని చెబుతూ పార్లమెంటరీ హౌసింగ్ కమిటీకి ఆయన లేఖ రాసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పరువునష్టం కేసులో రాహుల్‌కు సూరత్ కోర్టు 2 ఏళ్ల జైలు శిక్ష విధించిన నేప థ్యంలో లోక్‌సభ సచివాలయం ఆయనపై అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. దీంతో నిబంధనల ప్రకారం ఢిల్లీలోని 12 తుగ్లక్ లేన్‌లోని అధికారిక బంగ్లాను ఖాళీ చేయాలని పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గత ఏప్రిల్‌లో రాహుల్ ఆ ఇంటిని ఖాళీ చేసి, 10 జన్‌పథ్‌లోని తన తల్లి, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ నివాసానికి మారారు. కాగా ఈ జైలు శిక్షపై సుప్రీంకోర్టు ఇటీవల స్టే విధించడంతో రాహుల్ ఎంపి సభ్యత్వాన్ని లోక్‌సభ సచివాలయం పునరుద్ధరించింది. ఈ క్రమంలోనే 12 తుగ్లక్ లేన్‌లోని బంగ్లాను తిరిగి ఆయనకే కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై తన సమ్మతి తెలియజేసేందుకు 15 రోజులు గడువు ఇచ్చింది. ఆ గడువు బుధవారంతో ముగి సింది. అయితే పాత బంగ్లాకు వెళ్లేందుకు రాహుల్ ఆసక్తి చూపలేదని పార్టీవర్గాలు తాజాగా వెల్లడిం చాయి. దీంతో పార్లమెంటరీ హౌసింగ్ కమిటీ ఆయనకు మరో రెండుఆప్షన్లు ఇచ్చిందట. 7 సఫ్దార్ గంజ్‌లేన్, 3 సౌత్ అవెన్యూ బంగ్లాలు ఎంచుకో వచ్చని హౌసింగ్‌కమిటీ సూచించినట్లు సమాచారం.

## పునఃపరిశీలన

≫దశలో జిల్లా కలెక్టర్లుతో తమ పరిధిలోని ప్రతి నియోజకవర్గం నుంచి తొలగించిన ఓట్లలో 100 ఓట్లకు సంబంధించిన పరిశీలన ర్యాండమ్‌గా చేయిస్తున్నామని వివరించారు.ఈ ప్రక్రియ అంతా ఆగస్టు 30వ తేది లోపుగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు.నకిలీ ఓట్లు నమోదు తదితరంశాలపై వచ్చిన ప్రతి ఫిర్యాదును ఎన్నికల కమీషన్ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ప్రతి ఫిర్యాదుపైన తగిన విచారణ జరిపిస్తుం దన్నారు.ఓటర్ల నమోదు ప్రక్రియపై ఎన్నికల కమీషన్ పూర్తి దృష్టి పెడుతుందన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:24/08/23

| DAY - SINGAM SERIES Dr No:201 | DAY - KUIL SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.100000/- 135432 | 1st Prize Rs.100000/- 648127 |
| 2nd Prize Rs.7000/- 79203 | 2nd Prize Rs.7000/- 07099 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03521 06518 17618 24349 27100 | 34165 45225 52753 65598 72486 |
| 36732 59242 68426 75227 92131 | 77472 78585 88257 90735 99593 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0729 0858 2161 3319 4118 5443 7669 | 1374 2158 2879 4595 5430 6936 7603 |
| 9314 9465 9865 | 7898 8250 9893 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2496 2547 2615 4578 4757 5138 7953 | 0615 1107 2170 4627 4882 5887 6760 |
| 8219 8271 8833 | 7524 9501 9837 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1763 2732 3961 5614 7698 9415 | 0018 1306 2529 4468 6521 7649 8831 |
| 0269 1771 3278 4094 5747 7797 9479 | 0038 1378 2546 4500 6586 7655 8838 |
| 0309 1782 3344 4247 5906 7890 9664 | 0050 1425 2742 4649 6601 7827 9061 |
| 0487 1875 3378 4335 5945 7922 9723 | 0376 1567 2779 4972 6609 7865 9069 |
| 0495 1923 3417 4452 5961 8409 9785 | 0386 1789 2806 5118 6697 7871 9262 |
| 0704 1967 3420 4537 6214 8451 9794 | 0581 1913 2824 5260 6720 7905 9686 |
| 0723 1979 3450 4658 6256 8468 9866 | 0645 1935 2836 5404 6861 8027 9755 |
| 0871 1989 3564 4835 6498 8523 9887 | 0802 1976 3211 5478 6870 8054 9758 |
| 1050 2079 3590 4874 7257 8635 9965 | 0954 2085 3355 5480 7009 8123 9760 |
| 1102 2119 3643 4906 7324 8662 9996 | 0982 2129 3358 5869 7158 8147 9892 |
| 1222 2189 3667 5105 7360 8820 | 1035 2208 3566 5925 7167 8149 |
| 1349 2243 3689 5449 7490 8832 | 1069 2258 3770 5949 7208 8302 |
| 1496 2328 3772 5490 7506 8855 | 1075 2350 3899 5953 7263 8314 |
| 1659 2427 3799 5604 7570 9143 | 1149 2385 3907 6046 7337 8428 |
| 1675 2731 3802 5613 7628 9309 | 1167 2491 4021 6226 7508 8547 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:24/08/23

| DAY - ROSA SERIES Dr No:201 | DAY - DEAR SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.100000/- 876784 | 1st Prize Rs.100000/- 493659 |
| 2nd Prize Rs.7000/- 01980 | 2nd Prize Rs.7000/- 72471 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00378 01894 04844 42757 54052 | 01611 13063 17645 19505 28564 |
| 70399 71714 87356 95671 96997 | 47814 59697 64713 75566 80916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1617 3393 4269 6108 6442 6560 6923 | 0238 1548 1965 2010 5074 5503 7001 |
| 8634 9318 9734 | 8872 8951 9156 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0417 1257 2840 6152 6780 7800 7891 | 1113 3358 5013 5650 5745 6178 6255 |
| 8269 8314 8669 | 7901 8344 9843 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0317 1794 3155 4166 5493 7335 8685 | 0012 0910 2817 4543 5789 7139 8877 |
| 0382 1884 3208 4178 5756 7403 8753 | 0029 1080 2887 4567 5797 7218 9027 |
| 0520 1889 3219 4253 5788 7413 8794 | 0053 1390 2903 4927 5878 7239 9344 |
| 0600 2088 3313 4322 5918 7491 9247 | 0063 1407 2941 5055 5926 7303 9363 |
| 0746 2183 3336 4370 6278 7716 9273 | 0078 1423 3031 5184 5984 7322 9536 |
| 0787 2324 3467 4402 6626 7756 9426 | 0145 1468 3069 5286 6281 7651 9614 |
| 0849 2665 3479 4455 6748 7795 9434 | 0384 1534 3252 5376 6363 8147 9618 |
| 0925 2736 3522 4495 6879 7841 9435 | 0396 1721 3498 5405 6648 8333 9670 |
| 1035 2771 3650 4516 6930 7879 9650 | 0401 1816 3588 5426 6650 8360 9750 |
| 1037 2810 3945 4568 6949 8010 9801 | 0463 2083 3983 5440 6674 8547 9978 |
| 1175 2816 3987 4808 6961 8189 | 0585 2184 4011 5455 6716 8594 |
| 1352 2830 4012 4971 6968 8242 | 0634 2342 4114 5526 6764 8599 |
| 1439 2955 4033 5020 7051 8349 | 0704 2567 4214 5531 6849 8674 |
| 1496 3065 4084 5151 7124 8500 | 0775 2674 4317 5747 6977 8798 |
| 1676 3154 4116 5176 7153 8658 | 0850 2734 4398 5750 7108 8839 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:24/08/23

| DAY - THANGAM SERIES Dr No:201 | DAY - VAIRAM SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.100000/- 323245 | 1st Prize Rs.50000/- 984468 |
| 2nd Prize Rs.7000/- 53898 | 2nd Prize Rs.7000/- 36226 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06820 11959 15375 22264 30433 | 04502 12446 14289 15372 45033 |
| 37189 50102 58362 70632 71006 | 52448 60426 64860 70076 76272 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0600 0823 1611 2195 4254 4736 4770 | 1596 1802 2033 4027 5291 6057 6573 |
| 7583 8669 9739 | 7999 8457 8499 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1756 3443 4400 5700 6814 6946 8571 | 0488 0663 1226 2818 3443 4938 6493 |
| 8584 9111 9554 | 7630 8506 9128 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0319 1494 3344 4739 6215 7944 8942 | 0085 2066 3329 4484 6181 7482 8706 |
| 0352 1572 3380 4801 6453 8009 8961 | 0101 2237 3389 4591 6301 7745 8727 |
| 0357 1695 3391 4846 6568 8086 9159 | 0225 2467 3482 4700 6308 7862 8779 |
| 0402 1722 3561 4854 6573 8105 9167 | 0463 2570 3510 4847 6376 7967 9023 |
| 0434 1890 3622 4883 6660 8484 9203 | 0486 2586 3548 4965 6452 7977 9349 |
| 0536 2193 3823 5522 6977 8575 9236 | 0518 2678 3641 5013 6541 8240 9386 |
| 0666 2333 3948 5795 7135 8602 9271 | 0672 2710 3870 5177 6626 8296 9448 |
| 0684 2439 4075 5816 7263 8643 9309 | 0772 2800 3944 5189 6688 8299 9778 |
| 0713 2518 4076 5997 7443 8655 9335 | 0782 2881 4105 5213 6759 8312 9805 |
| 0746 2775 4153 6059 7517 8699 9418 | 1411 2909 4239 5273 6935 8316 9972 |
| 1007 2779 4320 6097 7526 8708 | 1579 3027 4286 5292 7081 8426 |
| 1183 2902 4564 6112 7534 8790 | 1602 3079 4348 5373 7110 8427 |
| 1402 2983 4582 6147 7609 8799 | 1642 3103 4414 5425 7136 8533 |
| 1412 3070 4599 6168 7787 8848 | 1700 3141 4421 5606 7294 8684 |
| 1428 3165 4685 6184 7886 8936 | 1956 3305 4461 6149 7368 8700 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:24/08/23

| DAY - NALLANERAM SERIES Dr No:201 | DAY - MANI SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.50000/- 275257 | 1st Prize Rs.50000/- 816731 |
| 2nd Prize Rs.7000/- 23811 | 2nd Prize Rs.7000/- 98839 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01696 07262 18583 20128 33021 | 03253 06631 07681 17618 20624 |
| 36371 56735 56972 74795 94736 | 30729 38908 51050 96935 97449 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0511 0589 0652 3581 5212 6591 7166 | 0224 0625 1714 2359 3278 4026 5847 |
| 7240 7436 7638 | 6332 6556 9256 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0297 1098 2643 2866 3130 4256 5857 | 0319 0571 0738 1519 1709 3325 3789 |
| 7243 8724 9322 | 5576 7024 8265 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0110 1174 2753 3640 5552 7611 9521 | 0013 1257 3452 4361 5726 7542 8888 |
| 0190 1227 2798 3949 5565 7725 9527 | 0129 1312 3455 4434 5750 7577 9186 |
| 0212 1284 2821 3952 5789 7791 9597 | 0218 1369 3505 4455 6101 7603 9388 |
| 0351 1348 2833 4024 6019 7921 9631 | 0390 1735 3632 4475 6283 7694 9443 |
| 0519 1397 2869 4126 6101 8024 9639 | 0412 1845 3662 4490 6397 7782 9537 |
| 0555 1410 2876 4208 6206 8247 9756 | 0474 2046 3712 4615 6439 7793 9662 |
| 0572 1469 2924 4523 6341 8393 9815 | 0574 2131 3745 4688 6588 7916 9676 |
| 0790 1580 3010 4544 6439 8509 9860 | 0576 2207 3910 4808 6598 7982 9790 |
| 0811 1638 3015 4667 6451 8542 9874 | 0749 2261 4219 4820 6681 7999 9838 |
| 0987 1895 3265 4770 6501 8593 9982 | 0840 2305 4220 4956 6751 8079 9854 |
| 0995 2185 3436 4868 6723 8802 | 0932 2634 4260 5059 6763 8150 |
| 1090 2226 3451 5108 6748 9044 | 0967 2690 4265 5102 7034 8255 |
| 1094 2326 3510 5479 7041 9196 | 1151 2950 4324 5405 7209 8371 |
| 1143 2487 3522 5517 7349 9301 | 1159 3212 4330 5635 7281 8517 |
| 1172 2580 3533 5549 7390 9354 | 1171 3373 4349 5689 7396 8785 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:24/08/23

| DAY - KUMARAN SERIES Dr No:201 | DAY - VISHNU SERIES Dr No:201 |
|---|---|
| 1st Prize Rs.50000/- 627167 | 1st Prize Rs.50000/- 134440 |
| 2nd Prize Rs.7000/- 52748 | 2nd Prize Rs.7000/- 48506 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03315 06898 12049 13751 33251 | 07664 09734 10889 20348 22689 |
| 38990 39694 42587 80033 90644 | 35568 42311 57341 71494 96454 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1893 2955 3482 4664 5372 6976 7394 | 1134 3657 5601 6228 7151 7297 7523 |
| 8290 8880 9051 | 7731 7826 8175 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0289 1675 3204 4473 4933 6391 8968 | 0246 1128 1181 4152 5260 5732 8529 |
| 9001 9596 9853 | 8899 9224 9840 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0118 1698 3375 5073 6326 7502 8964 | 0103 1722 3017 4945 6369 7391 9144 |
| 0139 1741 3621 5177 6398 7551 9074 | 0172 1756 3084 5075 6396 7412 9245 |
| 0224 1806 3649 5213 6446 7555 9279 | 0515 1799 3257 5160 6467 7537 9301 |
| 0341 2138 3867 5247 6526 7557 9663 | 0560 1951 3279 5232 6481 7762 9550 |
| 0438 2295 3896 5262 6590 7572 9669 | 0732 2102 3318 5520 6562 8178 9575 |
| 0477 2378 4170 5393 6627 7618 9706 | 0970 2198 3633 5654 6582 8296 9626 |
| 0547 2517 4189 5457 6738 8028 9712 | 0979 2222 3714 5662 6660 8377 9716 |
| 0569 2740 4298 5565 6988 8105 9835 | 1098 2224 3807 5680 6781 8436 9851 |
| 0891 2818 4373 5883 7045 8171 9871 | 1123 2256 3941 5780 6893 8449 9863 |
| 0944 2878 4505 6000 7125 8363 9887 | 1312 2257 4046 5986 7023 8789 9895 |
| 1335 2905 4655 6033 7202 8420 | 1328 2454 4104 6286 7072 8900 |
| 1445 2928 4671 6034 7206 8717 | 1449 2467 4265 6308 7183 8980 |
| 1508 3106 4757 6083 7321 8724 | 1450 2523 4361 6333 7184 8999 |
| 1575 3155 4871 6204 7400 8800 | 1653 2634 4458 6344 7299 9000 |
| 1598 3361 4963 6286 7437 8942 | 1708 2825 4692 6361 7364 9084 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:24/08/23

| SWARNALAXMI SERIES Dr No:201 | DAY - LION SERIES Dr No:60 |
|---|---|
| 1st Prize Rs.50000/- 241531 | 1st Prize Rs.50000/- 527318 |
| 2nd Prize Rs.7000/- 52904 | 2nd Prize Rs.7000/- 62431 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17602 17946 28348 39447 41227 | 16244 27736 38554 49454 49779 |
| 52194 63700 74809 85936 96414 | 51628 62955 73373 84376 95244 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1673 2844 2980 3293 4954 5548 6781 | 1730 2482 3532 3668 4135 5938 6008 |
| 8127 9907 9957 | 6169 6409 9479 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0146 0514 2168 3307 3813 4656 5935 | 0661 4089 4512 4605 5269 5709 6440 |
| 7725 8007 9273 | 7084 7343 9674 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1763 3215 4932 6772 8535 9430 | 0050 0917 2414 3881 6095 7813 8998 |
| 0190 1765 3489 4993 6793 8678 9510 | 0167 1022 2467 4105 6137 7831 9135 |
| 0433 1977 3820 5165 7077 8691 9513 | 0302 1056 2478 4391 6272 8136 9200 |
| 0477 2033 3928 5314 7080 8725 9526 | 0393 1343 2641 4459 6540 8163 9270 |
| 0649 2127 3988 5335 7183 8730 9580 | 0481 1364 3040 4656 6550 8172 9271 |
| 1082 2146 4145 5674 7239 8774 9591 | 0483 1402 3197 4685 6585 8436 9303 |
| 1145 2203 4317 6252 7324 8899 9781 | 0540 1420 3334 4872 6948 8489 9516 |
| 1151 2301 4337 6275 7462 8917 9880 | 0579 1503 3377 4907 6960 8500 9544 |
| 1187 2315 4390 6310 7525 9096 9890 | 0598 1653 3393 5078 7211 8502 9610 |
| 1317 2442 4448 6507 7595 9190 9919 | 0608 1795 3522 5257 7226 8519 9976 |
| 1434 2699 4557 6544 7786 9206 | 0639 1824 3551 5301 7257 8573 |
| 1487 2736 4574 6553 7814 9210 | 0746 1844 3554 5331 7373 8779 |
| 1498 2905 4660 6619 8248 9222 | 0759 2075 3578 5747 7549 8810 |
| 1533 3013 4697 6643 8336 9277 | 0872 2099 3728 5755 7599 8901 |
| 1727 3027 4748 6696 8514 9287 | 0896 2288 3782 5841 7703 8988 |

## జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలకు శుభాకాంక్షలు: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలనచిత్ర అవార్డుల్లో అనేక అవార్డులను సాధించి తెలుగు చలనచిత్ర రంగానికి విశిష్ట గుర్తింపు తెచ్చిన విజేతలందరికీ శుభాభినందనలు అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ట్వీట్ చేశారు. ఉత్తమ నటుడు అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్‌కు శుభాకాంక్షలు అని తెలిపారు. అలాగే వివిధ విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకున్న 'ఆర్ఆర్ఆర్', 'ఉప్పెన', 'కొండపొలం' చిత్రాల దర్శక, నిర్మాతలకు సాంకేతిక నిపుణులకు, ఉత్తమ విమర్శకుడిగా ఎంపికైన పురుషోత్తమాచార్యులకు అభినందనలు అంటూ బాబు ట్వీట్ చేశారు.

**'తగ్గేదేలే' అని నిరూపించారు: లోకేష్**

69వ జాతీయ చలనచిత్ర అవార్డులకు ఎంపికైన మన తెలుగు నటీనటులు, కళాకారులు, అందరికీ హృదయపూర్వక అభినందనలు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నా్రు.. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపికై తెలుగు సినీచరిత్రను తిరగరాసి తగ్గేదేలే అని నిరూపించారని అన్నారు. ఆర్ఆర్ఆర్, పుష్ప, కొండపొలం, ఉప్పెన చిత్రాలకు వివిధ కేటగిరీల్లో అవార్డులు రావటం చాలా సంతోషకరం అని లోకేష్ పేర్కొన్నారు.

# ట్యాంకరును ఢీకొన్న రోల్స్‌రాయిస్ పాంథమ్

### ఇద్దరు మృతి: గురుగ్రామ్‌లో బాధితులకు చికిత్స

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** హర్యానాలోని నూహ్ ప్రాంతంలో జరిగిన ఘోరప్రమాదంలో ఇద్దరు చనిపోయారు. రోల్స్‌రాయిస్ పాంథమ్ లగ్జరీకారు న్యూఢిల్లీ ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై పెట్రోలు ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఘోరప్రమాదం సంభ వించింది. ప్రమాద సమయానికి ముందు రోల్స్ రాయిస్‌కారు గంటకు 230 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్లు తేలింది. కారులో ముగ్గురు ప్రయాణిస్తున్నారు. గురుగాంవ్ ఆసుపత్రికి వీరిని తరలించారు. దివ్య, తస్‌బీర్ చండీఘర్‌కు చెందిన వారుకాగా వికాస్ ఢిల్లీప్రాంతానికి చెందినవారు. ఇద్దరు స్పాట్‌లోనే చనిపోయారు. వారిలో డ్రైవర్ రామ్‌ప్రీత్; ఆతని సహాయకుడు కుల్దీప్‌లు చని పోయినట్లుపోలీసులు తెలిపారు. పదికోట్ల విలువైన పాంథమ్‌కారు కేవలం కొంతభాగం మాత్రమే మిగిలి ఉంది. ప్రమాదంసమాచారం తెలుసుకున్న వెంటనే తాము ఆప్రాంతానికి వెళ్లామని, కేవలం ఐదారు నిమిషాల్లోనే అక్కడకు చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అప్పటికేన ప్రమాదంజరిగిపోయిందని, టాంకర్ మంటల్లో చిక్కుకున్నదని అన్నారు. అయితే కారులో ఎవ్వరూ లేరని, వారంతా వదిలి వెళ్లిపోయారన్నారు. అంతకుముందు పోలీసులు వివరాలు అందిస్తూ కారులో ఉన్న ఐదుగురిని సులువుగానే తరలించామని, మరోకారులో వారి బంధువులు వస్తుండటంతో వీరిని వెంటనే తరలించారని అన్నారు. మొత్తంఎనిమిది కార్లు ఒక గ్రూప్‌లో ఉన్నాయని, ప్రతికారు కూడా సూపర్‌కార్ వంటిదేనని మొదటికారుకు ముందు ఎస్కార్ట్ వాహనాలుకూడా ఉన్నాయని తేలింది. ప్రమాదం జరిగిన కారునుంచి బాధితులను వెంటనే వెలికితీసి మరోకారులో వారిని తరలించేసినట్లు చెప్పారు. ఈరెండు వాహనాలుకూడా ఢిల్లీనుంచే వస్తున్నా యని, లిమోసిన్ ఢీకొనడంవల్లనే ప్రమాదం జరి గిందని ఎఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపారు.

# వైఎస్సార్సీకి 151 సీట్లు పైనే

≫చంద్రబాబు విజయంగా ఆ పార్టీ నాయకులు సంబరాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ గత ఎన్నికల్లో వచ్చిన 151 స్థానాలకు మించి ఎమ్మెల్యేలు గెలవబోతున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన సమీక్షా సమావేశాలు పూర్తి ఉత్సాహంగా, ఆహ్లాదకరంగా అంతర్గత సమస్యలను పరిష్కరించుకునే దిశగా అనేక సూచనలు, సలహాలు వచ్చాయని తెలిపారు. చంద్రబాబు, లోకేష్‌లు తాము అధికారంలోకి వస్తే తంతాం, పొడుస్తాం, చంపుతాం, పోయిస్తామంటూ అసభ్యకరమైన పదజాలం వాడుతున్నారన్నారు. కాపుల ఆరాధ్యదైవం వంగవీటి రంగా అని, హత్య చేసింది టిడిపి కాదా అని ప్రశ్నించారు. విజయవాడలో యువగళం ముగించుకొని 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న ఏలూరులో షడన్‌గా లోకేష్ ప్రత్యక్షమవ్వడం వికలాచార్య సినిమాను తలపిస్తుందన్నారు. విజన్ 2047 అంటూ కాపీ కోతలు చంద్రబాబు కోస్తున్నాడని, టిడిపి పతనం ఖాయమన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రావద్దని చంద్రబాబు, లోకేష్‌లు అడ్డం పడుతున్నారని, రాష్ట్ర అభివృద్ధికి వారు వ్యతిరేకమన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్‌లో ఎన్నికల్లో కుప్పంలోనూ టిడిపి ఓడిపోయిందన్నారు. టిడిపి దొంగ ఓట్లపై ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా ఎం.పి. విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు, మండల చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

25-8-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
నవమి రా.08-07; జ్యేష్ఠ తె.04-23
వర్జ్యం ఉ.10-19 ల 11-53
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు వ్యతిరేకతలు ఉంటాయి. వృథా ఖర్చులు అధికం.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుం టారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** స్త్రీలకు సమస్యలు. వివాదాలకు దూరంగా వుంటే శ్రేయస్కరం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉన్నత పదవి లభిస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. పదోన్నతి లభిస్తుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభాలుంటాయి. ఇతరులకు సామాన్యంగా ఉంటుంది.

**ధనుస్సు:** బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మకరం:** క్రయ-విక్రయాలు సామాన్యం. అనుకోని సమస్యలు ఎదురవుతాయి.

**కుంభం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ప్రశాంతత లోపిస్తుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 206, పేజీలు : 10+4 వెల : 6.50

## బ్రిక్స్ కూటమిలోకి మరో ఆరు దేశాలు

5లో

## 46 ఆసియా దేశాల్లో పెరిగిన పేదరికం




## జాతీయ ఉత్తమ నటుడు అర్జున్

తెరలో

### 6 జాతీయ అవార్డులతో ఆర్‌ఆర్‌ఆర్ టాప్
### మొత్తం 10 'బెస్ట్ అవార్డు'లందుకున్న టాలీవుడ్
### 'పుష్ప'కు 2, ఉప్పెన, కొండపొలంకు ఒక్కొక్క అవార్డులు

జాతీయ ఉత్తమ నటి- అలియాభట్, కృతిసనన్
ఉత్తమ జాతీయ సమగ్రతా చిత్రం: కాశ్మీర్ ఫైల్స్
ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ
యాక్షన్ డైరెక్టర్: సాల్మన్.. కొరియోగ్రాఫర్: ప్రేమ్‌రక్షిత్
బ్యాగ్రౌండ్ మ్యూజిక్: కీరవాణి.. స్పెషల్ ఎఫెక్ట్: శ్రీనివాస మోహన్
బెస్ట్ పాపులర్ ఫిల్మ్: ఆర్‌ఆర్‌ఆర్.. ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెన
ఉత్తమ గీత రచయిత: చంద్రబోస్ (కొండపొలం)
ఉత్తమ సంగీత దర్శకుడు: దేవిశ్రీప్రసాద్ (పుష్ప)





గురువారం మీడియాతో ఎంపి విజయసాయి

## వైఎస్సార్సీకి 151 సీట్లు పైనే
### -ఎంపి విజయసాయి అంచనా

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో 151కి పైగా అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ 2024 ఎన్నికల్లో సాధించడం ఖాయమని జాతీయ మీడియా సంస్థలు టైమ్స్‌నౌ, ఇండియా టుడే సర్వేలలో 25 ఎం.పి.స్థానాలలో 24 వైఎస్సారీకి లభిస్తాయని స్పష్టమైందని రీజనల్ కోఆర్డినేటర్, ఎం.పి.విజయసాయిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పతనాన్ని జీర్ణించుకోలేకపోతున్న బిజెపిలో ఉన్న ఆ పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా ప్రభుత్వంపై నింధలు వేస్తున్నారన్నారు. చంద్రబాబుకు వయస్సురీత్యా మతిమరుపు పెరిగిందని, ఆయనకు పిచ్చి సైతం ముదిరిందన్నారు. హత్యా రాజకీయాలకు ఆ పార్టీ పెట్టింది పేర న్నారు. చంద్రయాన్ విజయాన్ని

≫2

# 'సంక్షేమం'లో అగ్రస్థానం



గురువారం లబ్దిదారులకు నిధులను విడుదల చేస్తున్న సిఎం జగన్

### పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
### లబ్ధిపొందని 2.62 లక్షల మందికి రూ. 216.34 కోట్లు మంజూరు
### అన్ని వర్గాలకు సమానంగా లబ్ధి: సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హతఉన్న ఏఒక్క లబ్దిదారుడు తనకు సంక్షేమం అందలేదన్న మాట రాకూడదని సిఎం జగన్మోహనరెడ్డి పునురుద్ఘాటించారు.ప్రతి పేద కుటుంబం చిరునవ్వులతో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రతి పేదకుటుంబానికి కచ్చితంగా సొంతిల్లు, జీవించడానికి ఎటువంటి ఇబ్బంది లేని పరిస్థితి కల్పించాలన్నదే తమ దృక్పథం అన్నారు. అధికారమంటే ఆజమాయిషీ కాదు, ప్రజలు పట్ల మమకారం చూపడం అన్నారు. గతంలో ఉన్నవికాక కొత్తగా పెన్షన్, బియ్యం కార్డులు, ఆరోగ్యకార్డులు అందజేస్తున్నామన్నారు. ఆ దిశలోనూ సంక్షేమ పథకాల అమలును ప్రభుత్వం చిత్తశుద్ధితో నిర్వహిస్తోందని అన్నారు.అయినప్పటికి పథకాల అమలుపై విమర్శలు వస్తే సీరియస్‌గా తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేసారు.
ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో ఆరోపణలను పాజిటీవ్‌గా తీసుకుంటేనే మరింత సమర్ధవంతంగా వాటిని అమలు చేయగలమన్నారు.మనపై వచ్చే ఆరోపణల ఏమాత్రం నిజంఉన్న సరి చేసుకునేదిశలో మనం అడుగులు వేయాలన్నారు. వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారికి సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి గురువారం కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారులకు డబ్బు జమ చేసారు.డిసెంబరు 2022 నుంచి జూలై

≫2

## తొలగించిన ఓట్లపై పునఃపరిశీలన



ముఖేష్ కుమార్ మీనా

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ.ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తొలిగించిన అన్ని ఓట్లపైన దృష్టి పెట్టామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. తొలిగించిన అన్ని ఓట్లపైన పునఃపరిశీలన జరుగుతుందన్నారు.2022 జనవరి 6వ తేది నుంచి ఇప్పటి వరకు తొలిగించిన ప్రతి ఓటును క్షేత్రస్థాయికి వెళ్ళి పరిశీలిస్తామన్నారు.వాటి పత్రాలు, డాక్యుమెంట్లుతో క్రాస్ వెరిపికేషన్ చేయాలని బూత్ స్థాయి అధికారులకు (బీఎల్‌వో) ఆదేశాలిచ్చినట్లు తెలిపారు.మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రతి నియోజకవర్గం నుంచి తొలిగించిన ఓట్లతో కనీసం 1000 ఓట్లుకు సంబంధించి ర్యాండమ్‌గా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో(ఈఆర్‌వో) పునఃపరిశీలన చేయిస్తున్నామని తెలిపారు.
ప్రతి నియోజకవర్గం నుంచి తొలిగించిన ఓట్లలో 500 ఓట్లుకు సంబంధించి ర్యాండమ్ పరిశీలన జరిపేందుకు ఆయా జిల్లాల సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామన్నారు. ఆ తరువాత

≫2



### అక్టోబరు2నుంచి రెండో విడత
## భారత్ జోడోయాత్ర
### గుజరాత్‌నుంచి ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో పర్యటన

5లో

# ఆరోగ్యశ్రీ సేవలు మరింత విస్తృతం

### వచ్చే నెల నుంచి విజయనగరం, మచిలీపట్టణం, రాజమహేంద్రవరం, ఏలూరు, నంద్యాలలోని మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు
### వచ్చే యేడాది నుంచి పులివెందుల,పాడేరు,ఆదోని, మార్కాపురం, మదనపల్లెల్లో వైద్యకళాశాలలు ప్రారంభం: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు విస్తృతం కావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ సేవలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు.ఇందు కోసం రాష్ట్రమంతటా క్షేత్ర స్థాయి నుంచి ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సెప్టెంబరు 15 నుంచి ఈ కార్యక్రమం నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ వైద్య,ఆరోగ్యశాఖ,నూతనంగా ప్రారంభం కానున్న వైద్య కళాశాలలపై ఉన్నతాధికారులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడిక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్‌కు అపరిమిత సేవలు,బోన్ మ్యారో వంటి శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు పూర్తి అభయం ఇచ్చే నెట్‌వర్కు ఆస్పత్రిల్లో వారికి అవసరమైన అన్ని సేవలు అందే విధంగా ఏర్పాటు చేసామన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సిఎం జగన్ తెలిపారు,అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్నిరిపోర్టులు ఉంటాయన్నారు.కాబట్టి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో 1.42కోట్లు కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు,దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225చొప్పున, నెలకు అయిదు వేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్ధిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు.కుష్టురోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బోదకాలు, పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్ని మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. ప్రభుత్వ రంగంలోని మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల నిర్వహణ అత్యంత సమర్ధవంతంగా ఉండాల న్నారు. నిర్వహణకు నిధుల సమస్య రాకుండా చూసుకునేందుకు ఒక విధానం తీసుకుని రావాలన్నారు. ఈ ఏడాది విజయనగరం, మచిలీపట్టణం, రాజమండ్రి, ఏలూరు,నంద్యాలల్లోని అయిదు మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు జరుగనున్నాయన్నారు.
వచ్చే ఏడాది మరో అయిదు కాలేజీల్లో ప్రవేశాలకు సిద్ధమవుతున్నామన్నారు.పులివెందుల,పాడేరు,ఆదోని, మార్కాపురం, మదనపల్లెల్లో వచ్చేఏడాది నుంచి ప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు తెలిపారు.ఆ పనులు వేగవంతంగా చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జిఎంపి,డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామని, అందుకే విద్య,వైద్య సహా కీలక రంగాలను సీరియస్‌గా తీసుకుంటున్నారన్నారు.



గురువారం మల్లవల్లి రచ్చబండలో మాట్లాడుతున్న లోకేష్

## మూతపడిన పరిశ్రమలు మేం రాగానే తెరిపిస్తాం
### 'యువగళం' పాదయాత్రలో లోకేష్
### కృష్ణా జిల్లాలో ముగిసిన పర్యటన

**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 24, ప్రభాతవార్త :** వై.కాంగ్రెస్ వేధింపుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలు అన్నింటినీ తెరిపించి నిరుద్యోగయువతీ యువకులకు ఉద్యోగ వసతి కల్పిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల పరిశ్రమలు తీసుకువచ్చామని, వై.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సైకో జగన్ పరిశ్రమల యాజమాన్యాలను లంచాలకోసం వేధింపులకు గురిచేయటంతో రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలు మూతపడ్డాయని లోకేష్ ఆరోపించారు. వాటిని తెరిపించి 70వేల మందికి ఉద్యోగాలు ఇప్పిస్తామని పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 193వరోజు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం అంపాపురంలో ప్రారంభమై కోడూరుపాడు, వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం మీదుగా మల్లవల్లి చేరుకుంది. ఈసందర్భంగా రంగన్నగూడెం గ్రామంలోని పోలవరం కాలువ వద్ద సెల్ఫీ తీసుకున్న లోకేష్ పట్టిసీమ దండగ అన్న జగన్ ఇప్పుడు పట్టిసీమ నీటినే వాడుతున్నాడని, ఈనాలుగేళ్ళ పాలనలో సాగునీటిరంగాన్ని నిర్వీర్యం చేసారంటూ మండిపడ్డారు. అనంతరం మల్లవల్లి గ్రామంలో రచ్చబండ నిర్వహించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమలు మూతపడటంతో ఉపాధి కోల్పోయామని, ఇళ్ళస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామంలో సిసిరోడ్లు, డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు లోకేష్‌కు సమస్యలను విన్నవించారు. వీటిపై సానుకూలంగా స్పందించిన లోకేష్ సమస్యలు పరిష్కరించాలని ఓట్లు వేసి ఎన్నుకున్న ఎమ్మెల్యేని చొక్కాపట్టుకుని ప్రశ్నించాలని సూచించారు. తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ఈసమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### అంగళ్లు అల్లర్లపై చంద్రబాబుకు
# బెయిల్ ఇవ్వకండి
### హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డి

**మదనపల్లె, ఆగస్టు 24 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలంలో ఈనెల 4న అంగళ్ళులో చోటు చేసుకొన్న అల్లర్లు, పుంగనూరు విధ్వంస ఘటనలకు కారకులైన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు ఈ రెండు ఘటనలకు సంబంధించి కేసుల్లో ఉన్నవారికి బెయిల్ ఇవ్వదంటూ హైకోర్టు అడిషనల్ అడ్వికేట్ జనరల్ పి.సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మదనపల్లె రెండవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు బెయిల్ రద్దుకు ఆయన వాదనలు వినిపించారు. అనంతరం సాయంత్రం మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో పర్యటించినపుడు యుద్ధబేరి పేరుతో యాత్ర చేశారన్నారు. ఈ యాత్ర పూర్తిగా డిజిపి ఇచ్చిన అనుమతులను ఉల్లంఘించారన్నారు. విధ్వంశాన్ని సృష్టించాలన్న నెపంతోనే యాత్ర కొనసాగిందన్నారు. అంగళ్ళులో ప్రతిపక్షనేత యాత్రసాగించే మునుపు ముదివేడు రిజర్వాయర్‌కు సంబంధించి అక్కడి రైతులు నల్లబ్యాడ్జిలు వేసుకొని ఎన్‌జిటి స్టే ఎత్తివేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే వారిని చంపండి, కొట్టండి అంటూ ఆయన ప్రోత్సహించడం వల్లే వారిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడులు చేశారన్నారు. ఇదే ఆక్రోశంతో 30కిలోమీటర్ల వరకు యాత్ర జరిపి 5వేల మందితో పుంగనూరులోకి ప్రవేశించేందుకు యత్నించడంతో అక్కడ పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఏర్పాటు చేసిన బారికేడ్లు, పోలీస్ వ్యానులను ధ్వంసం చేసి 47మంది పోలీసులను తీవ్రంగా గాయపరిచారన్నారు. ముందస్తుగా విధ్వంసం వ్యూహరచనతోనే ఆ నియోజకవర్గ నాయకులు చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ చల్లాబాబు పోలీసులపై మారుణాయుదాలతో దాడులు చేయించారన్నారు. పోలీసులను రెచ్చగొట్టి గాయాలకు గురిచేస్తే వారు కాల్పులు జరిపితే చనిపోయిన వారి శవాలతో రాష్ట్రమంతా శవయాత్ర చేసి ప్రజల మన్ననలను పొందేందుకు చంద్రబాబు కుట్ర పన్నారన్నారు.

## హిమాచల్‌లో వరద బీభత్సం
### కుప్పకూలిన భవనాలు, పలువురు మృతి



**డెహ్రాడూన్, ఆగస్టు 24:** కొండచరియలు మరోసారి హిమాచల్ ప్రదేశ్‌ను వణికించాయి. గురువారం కులు జిల్లాలో భారీగా కొండచరియలు విరిగి పడడంతో పలు ఎత్తైన భవనాలు, ఇళ్లు కూలిపోయాయి. శిథిలాల కింద పలువురు చిక్కుకొని ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు జాతీయ విపత్తు నిర్వహణ దళం రంగంలో దిగింది.
స్థానిక సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపడుతోంది. అలాగే భారత వాతావరణ శాఖ హిమాచల్‌కు రెడ్ అలర్ట్ జారీచేసింది. గురువారం నుంచి రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఇదిలా ఉండగా, గురువారం కొండచరియల కారణంగా భారీస్థాయిలో వాణిజ్య సముదాయాలు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదాన్ని ముందే గుర్తించిన స్థానిక యంత్రాంగం అక్కడి నుంచి ప్రజలను తరలించింది' అని వెల్లడించారు. గత కొద్ది కాలంగా హిమాచల్ ప్రదేశ్ ప్రకృతి విపత్తులతో అల్లాడిపోతోంది. భారీ వర్షాల కారణంగా కులు-మండీని ప్రాంతాలను కలిపే రహదారి దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రుతుపవనాలు ఆ రాష్ట్రంలోకి ప్రవేశించిన నాటి నుంచి భారీ వర్షాలకు చాలాచోట్ల మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఇప్పటి వరకు రూ.8,014 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అంచనా. 300 మందికిపైగా మరణించినట్లు గణాంకాలను బట్టి తెలుస్తోంది.

## గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు


**తిరుపతి క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త :** నలుగురు గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు అరెస్టు చేసి ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి ముంబైకి తరలిస్తుండగా పట్టుకుని, సుమారు 486000 రూపాయిలు విలువ గల 54 కేజీల గంజాయి, 27 ప్యాకెట్లు, 3సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో నోడల్ అధికారి ఎ. రాజేంద్రకి వచ్చిన ఖచ్చితమైన ముందస్తు సమాచారం మేరకు ఆయన పర్యవేక్షణలో, తిరుపతి రూరల్ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ ఫణీంద్ర, ఎస్ఐ భాస్కర్, తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ సిబ్బంది రేణిగుంట రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫామ్ నెంబర్ 1కు పడమటి దిక్కున తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా కదలికలు ఉన్న లేపాక్షి బాబా ఫక్రుద్దీన్, అలిమిశెట్టి రాధిక, ఎస్. షారిభా, లేపాక్షి మహమ్మద్ ఆరిఫ్ అనే నలుగురుని గుర్తించి వారిని శోదా చేసి వస్తువులను సీజ్ చేసుకున్నట్లు తెలిపారు.
పై కేసులో గమనించింది ప్రధానంగా గంజాయి సరఫరా ఒడిశా రాష్ట్రం నుండి ప్రారంభమై మన రాష్ట్రం మీదుగా ఇతర రాష్ట్రాలకు రవాణా అవుతున్నట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి రూరల్ సెబ్ ఇన్స్పెక్టర్ కెవిఎస్ ఫణీంద్ర, ఎస్ఐ భాస్కర్, తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ సిబ్బంది రవి, చిరంజీవి, అశోక్ కుమార్, మహేష్, సురేష్, రాధ, దీప వారిని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి అభినందించి, రివార్డులను ప్రకటించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# నేడు వరలక్ష్మి వ్రతం





శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు అమ్మవారి పూజలు జరపటనికి అన్ని ఏర్పాటు చేసుకున్నారు.పూజ విధానానికి తగినట్టుగా పూలు పళ్ళు సమకూర్చుకుని అమ్మవారి పూజలు జరిపేందుకు సిద్ధమయ్యారు .దీంతో మార్కెట్లో పూల ధర విపరీతంగా పెరిగింది . మార్కెట్లలో పది రూపాయలకు నాలుగు చామంతి పూలు దొరకడం కష్టమైంది .కొబ్బరి అరటి పండ్లు ధరలు కూడా ఒక్కసారిగా పెరిగాయి గత నెలలో వరదలు రావడంతో తమలపాకు తోటలు దెబ్బ తిన్నాయి .అందువల్ల అవి కూడా దొరకటం కష్టమైంది. తమలపాకు ఒక్కం టికి రెండు రూపాయలు పైగానే పలికింది. ప్రభాతవార్త... నరసాపురం రూరల్

# బలుసులమ్మ తల్లికి ఊరేగింపు రథం





తాడేపల్లిగూడెం,ఆగస్టు24,ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బలుసులమ్మ అమ్మ వారికి ఊరేగింపు రథం సమకూరింది. మురమళ్ళ గ్రామానికి చెందిన శిల్పులు కొల్లాటి కామేశ్వరరావు, కొల్లాటి శ్రీనివాస్‌లు ఈ రథాన్ని తయారు చేసారు. ప్రత్యేక వాహనంలో రథం బుధవారం రాత్రి అమ్మ వారి ఆలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర దేవదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ దిశా నిర్దేశంలో యువ నాయకులు కొట్టు విశాల్ దగ్గరుండి క్రేన్ సాయంతో రథాన్ని దింపించారు. అనంతరం అమ్మ వారి రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి కొట్టు ప్రోద్బలంతో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు సహకారంతో 15 లక్షల రూపాయలు వ్యయంతో ఈ రథాన్ని తయారుచేయించారు. వెండి పీఠంతో కూడిన ఈ టేకు రథం పై ఉత్సవాల సమయంలో అమ్మవారిని ఊరేగించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఛైర్మన్ కొట్టు అంజిబాబు, సీజీఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు వెలనాటి సత్తిబాబు, పెదప్రోలు భాస్కరాచార్యులు, గుంటుబోయిన రామస్వామి, అప్పన రమేష్‌కుమార్, గార్లపాటి వీరకుమార్, ఆకుల ధనశేఖర్, ఆలపాటి కాశి, ఆలయ అర్చకులు వెలవెలపల్లి ప్రదీప్ శర్మ, వెలవెలపల్లి గోపీనాథ్ శర్మ, బాదంపూడి మల్లికార్జున తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గన్నారు.

# సమగ్ర భూ సర్వే.....
# గ్రామాలకు ఎంతో ఉత్తమం
## - ప్రసాదరాజు






నరసాపురం: ఆగష్టు 24, ప్రభాతవార్త : భూ వివాదాలు, తగాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా భూముల సమగ్ర రీసర్వే కార్యక్రమంతో రెవెన్యూ రికార్డులు, డేటా స్వచ్ఛీకరణ చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం కె. బేతపూడి గ్రామంలో 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంను గురువారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం సచివాలయంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రజలు సమస్యలను పరిష్కారాన దిశగా అధికారుల ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటి స్థలం కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 90 రోజుల్లోపు మంజూరైన ఇంటి దస్తావేజు, నూతనంగా మంజూరు చేసుకున్న రేషన్ కార్డులు అందజేశారు. సమగ్ర భూ సర్వే లో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా మండలంలో కంసాల బేతపూడి గ్రామంను ఎంపిక చేసుకొని రీ సర్వే పనులు పూర్తి ప్రజలకు యాజమాన్య ఆస్తి పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కంసాల బేతపూడి, సెరేపాలెం గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి సమగ్ర భూ సర్వే ద్వారా సర్వే చేసి విజయవంతంగా పూర్తి చేసుకున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భూ వివాదాలు, తగాదాలు లేని గ్రామాలు సాక్షాత్కారం కావడమే రీసర్వే లక్ష్యమన్నారు. సర్వేతో రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రక్షాళన కావడంతోపాటు రికార్డులు, డేటా స్వచ్ఛీకరణ జరుగుతుందని తెలిపారు. సర్వే చేస్తున్నప్పుడు ఉత్పన్నమైన సమస్యలను అత్యంత ప్రణాళికా బద్ధంగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. 100 ఏళ్ల తర్వాత భూముల రీ సర్వే చేస్తున్నాం. దీనికోసం కొన్ని వేల మందిని నియమించి రూ.కోట్లు వెచ్చించి అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేశారని అన్నారు. ప్రజలకు పైసా ఖర్చు లేకుండా భూ సర్వే కార్యక్రమాన్ని చేపట్టి యాజమాన్య ఆస్తి పత్రాలను అందజేస్తున్నామని అన్నారు. కంసాల బేతపూడి గ్రామంలో 582 మందికి పత్రాలను అందజేశామని అన్నారు. ప్రభుత్వ భూములు, గ్రామ కంఠం భూములు, పొలాలు, ప్రైవేట్ భూములు, ఇల్లు ఇలా మొత్తం గ్రామాన్ని సర్వే చేసి ప్రజలకు వారి యాజమాన్య ఆస్తి పత్రాలను అందజేయడం ఈ ప్రభుత్వంలోనే సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీడీవో శివప్రసాద్ యాదవ్, దొంగ మురళీకృష్ణ, గ్రామ సర్పంచ్, అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రపంచం మొత్తం మన దేశం వైపే చూస్తోంది
## మంత్రి కారుమూరి



తణుకు, అత్తిలి-ఆగస్టు 24( ప్రభాత వార్త):భారతదేశం అంతా గర్వించదగ్గ రోజని పౌర సరఫరా, తూనికలు కొలతలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అభివర్ణించారు. ప్రపంచ పటంలో భారతదేశం ఈరోజు ఒక ముఖచిత్రంగా మారిందన్నారు. మంత్రి తన కార్యాలయం లో మాట్లాడుతూ ప్రతి భారతీయుడు గర్వంగా చెప్పుకునే రోజు ఈ రోజని అన్నారు. యావత్ ప్రపంచం మొత్తం భారతదేశ వైపు చూస్తుందని ఆయన కొనియాడారు. ఇది చారిత్రాత్మక విజయం కాక చాలా గొప్ప విజయమని, ఈ విజయాన్ని అందించిన భారతదేశ ఇస్రో శాస్త్రవేత్తలు అందరికీ శుభాభినందనలన్నారు. ఇటువంటి విజయాలను భవిష్యత్తులో మరిన్ని అందించాలని ఇస్రో శాస్త్రవేత్తలను కోరుకుంటున్నానని మంత్రి పేర్కొన్నారు.

# ఐస్ రాఘవాపురం లో
# విద్యుత్ ఘూతానికి గురై వ్యక్తి మృతి




ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని ఐఎస్ రాఘవాపురంలో మంగళవారం 9:30ప్రాంతంలో పొట్టపు దాకారపు చంద్రావు అనే రైతు తన పొలంలోని బోరుకు సంబంధించిన కరెంటు వైర్లు పాడైపోయాయని ఫోన్ చేయగా కరెంటు వైర్లను సరిచే సమయంలో ప్రమాదవశాత్తు పట్టపు వీర వెంకట సత్యనారాయణ కరెంటు షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు వీర వెంకట సత్యనారాయణ ప్రైవేటు కరెంట్ పని చేసుకుని జీవిస్తు తన జీవితాన్ని గడుపుతూ ఉండేవాడు. ఒక్కసారిగా కరెంట్ షాక్ తో కుటుంబానికి పెద్ద దిక్కున వీర వెంకట సత్యనారాయణ మరణించడంతో గ్రామం లో విషాద ఛాయలు అల్లుముకున్నాయి.దేనితో కుటుంబ సభ్యులు కరెంటు వైర్లు సరిచేసే సమయంలో ఇలా విద్యుత్ షాక్ గురవడం జరిగింది కాబట్టి దాకారపు చంద్రావు అనే రైతుపై కేసు నమోదు చేయడం జరిగిందని ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ టి సుధీర్ తెలియజేశారు.

# జగనన్న కాలనీల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తాం : ఆళ్ల నాని
## -ఏలూరులో రూ.13.50 కోట్లతో 3 సబ్ స్టేషన్ లు నిర్మాణం



ప్రభాతవార్త-ఏలూరు : జగనన్న కాలనీల అభివృద్ధికి పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. కొమడవోలు, పోనంగి, చొదిమెళ్ళ జగనన్న నగర్ లో ఒక్కొక్క సబ్ స్టేషన్ రూ.4.50 కోట్లతో మొత్తం 3 సబ్ స్టేషన్ లకు కలిపి రూ.13.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కిలోవాట్ల సామర్థ్యం గల విద్యుత్ ఉప కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదవారి సొంతింటి కలను సాకారం చేసేలా అర్హులైన వారందరికీ ఇంటి స్థలం తో పాటు, ఇళ్ల నిర్మాణానికి రూ.1.80 లక్షల రూపాయలను పూర్తి ఉచితంగా మంజూరు చేశామన్నారు. ఏలూరు నియోజకవర్గ పరిధిలోనే సుమారు 30 వేల మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేశామని, ఆయా కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణంతో పాటు మంచినీటి సౌకర్యం, విద్యుదీకరణ, రహదారులు, డ్రైనేజీల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేస్తున్నామన్నారు. జగనన్న కాలనీలలో అత్యున్నత జీవన ప్రమాణాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్ సుధీర్ బాబు, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాదైన ఉపాధ్యాయుల భర్తీ జరుగుతుందా?
## - ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు అగచాట్లు



చాట్రాయి, ఆగస్టు 24, ప్రభాతవార్త : వెనుకబడిన చాట్రాయి మండలంలో ఉపాధ్యాయుల కొరత పట్టిపీడిస్తోంది. గత ఏడాది సుమారు 60 మంది ఉపాధ్యాయులు లేకుండానే పాఠశాలలు నడిచాయి. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే మూడు మాసాలు దాటుతున్నప్పటికీ ఎప్పటికీ ఉపాధ్యాయుల కొరత తీరుస్తారు అని తల్లిదండ్రులకు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపించాలంటూ ప్రచారం చేయటమే గాని ఉపాధ్యాయులను నియమించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని పలువురు విమర్శిస్తున్నారు. చాట్రాయి మండలంలో మొత్తం 180 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం 118 ఉపాధ్యాయులతోనే కాలక్షేపం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో పది పాఠశాలలో అసలు ఉపాధ్యాయులు లేకుండా మూతపడగా మరో 25 పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడుతో నడుస్తున్నాయి. ఈ పాఠశాలలో ఉపాధ్యాయుడు సెలవు పెడితే ఆరోజు ఆ పాఠశాల సెలవే. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తుంటే విద్యార్థులను ఏ విధంగా చేర్పించాలని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జూలై నెలకైనా ఉపాధ్యాయులను భర్తీ చేస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు తెలియజేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయులు భర్తీకి సన్నాహాలు ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

# దేశ కీర్తి చంద్రికలకు చంద్రయాన్ నిదర్శనం



ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం, అంబేద్కర్ సెంటర్లో చిరు - పవన్ యూత్ ఆధ్వర్యంలో చంద్రయాన్ 3 విజయోత్సవ%ఎ% వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, కాపు వనితా క్లబ్ రీజనల్ ఛైర్ పర్సన్ డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి మాట్లాడుతూ భారత దేశ కీర్తి చంద్రికలను చంద్రయాన్ 3 విజయం తో ప్రపంచం నలుమూలలా వ్యాపింపచేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. 140 కోట్ల భారత ప్రజలు గర్వ పడే విజయం ఇది అన్నారు. దక్షిణ ధృవాన్ని తాకిన తొలి దేశంగా భారత దేశం ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ విజయంతో మన భారతదేశం అగ్రరాజ్యాల సరసన నిలిచిందని ఇది ఈ భరతభూమి మీద జన్మించిన ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఇంతటి విజయాన్ని అందించిన ఇస్రో శాస్త్ర వేత్తల కృషి అభినందనీయం, అజ రామ మన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి సాంబ, కోపల్లె శ్రీనివాస్, దివి సత్యన్, చెన్నం శెట్టి నాగు, గుగ్గిలపు శివరామ కృష్ణ, కర్నేని లక్ష్మీ నారాయణ, కొణిదల శ్రీనివాస్, అడ్డాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉప ఖజానా అధికారికి సన్మానం

నిడదవోలు ఆగస్టు 24 (ప్రభాతవార్త) : 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా,రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీచెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మరియు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి మాధవి లత, వారలచే, ఉత్తమ ఉప ఖజానా ధికారిగా సత్కారం, అవార్డు, అందుకున్న నిడదవోలు ఉప ఖజానాధికారి జి. అప్పారావు ను ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నిడదవోలు శాఖ అధ్యక్షులు బలగం అప్పారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి ఆంజ నేయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ పాపారావు, పొన్నా కృష్ణ బాబు, పొన్నా సుబ్రహ్మ ణ్యం, దుర్గారావు, ఎస్ ఎం షరీఫ్, కే జీ కే సామ్రాజ్యం, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, భాస్కరరావు, పాండురంగా రావు, దుర్గారావు రమణ



మరియు అనేక మంది పెన్షనర్స్ పాల్గొన్నారు.

## నిడదవోలు లో బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

నిడదవోలు ఆగస్టు 24 (ప్రభాతవార్త) : జయహో ఇస్రో భారత శాస్త్రవేత్తలకు అభినందనలు నరేంద్ర మోడీకి జేజేలు అంటూ బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలో మిఠాయిలు పంచి విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. యలాంటి అడ్డంకులు లేకుండా చంద్రుడి దక్షిణ ధ్రువం పై విక్రమ్ ల్యాండ్ అవ్వడంతో భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలన్నీ హర్షం వ్యక్తం చేశాయని ఈ విజయం 140 కోట్ల భారతీయులందరిని వారు కొనియాడారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పట్టణంలో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిడదవోలు నియోజకవర్గ కన్వీనర్ బండి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు నీలం రామారావు, ప్రధాన కార్యదర్శి గొన్నాబత్తుల విజయకృష్ణ, కట్టుగా అచ్చయ్య, నిడమర్తి భాస్కరరావు, నిడమర్తి రామచంద్రరావు, బి ఆర్



కే సూర్యనారాయణమూర్తి, మరపట్ల సాయిబాబా, టంగుటూరి శ్రీను, ఉయ్యూరి ప్రసాద్, తిరుమల శ్రీనివాస్, జంగిల్ లలిత, ఈతకోట ఉమామహేశ్వరరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంయుక్త కిసాన్ మోర్చా సమావేశానికి గుర్నాథరావు




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జాతీయ రైతుల కర్షకుల సంయుక్త సమావేశం న్యూఢిల్లీలో తల్క టోర స్టేడియంలో గురువారం జరిగింది. దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి రైతు ప్రతినిధులు, కర్షకులు, కార్మికులు సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు, రాష్ట్ర సంయుక్త కిసాన్ మోర్చా అధ్యక్షుడు వద్దే శోభనాద్రీశ్వరరావు, ఏలూరు జిల్లా రైతు అధ్యక్షుడు మనికే నాగేశ్వరరావు, జంగారెడ్డిగూడెం మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు, కొయ్యలగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాబ్జీ, ఇతర రైతు ప్రతినిధులు పాల్గొన్నారని మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు న్యూఢిల్లీ నుంచి జంగారెడ్డిగూడెంలోని పాత్రికేయులకు సమాచారం అందించారు. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రైతు విభాగాల రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారని ముప్పిడి శ్రీనివాసరావు తెలిపారు.

## నేడు టుబాకో బోర్డు ఈడీ జంగారెడ్డిగూడెం రాక

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు శుక్రవారం ఉదయం 10 గంటలకు జంగారెడ్డిగూడెంలోని రెండవ పొగాకు వేలం కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమానికి విచ్చేయనున్నారని ఎన్ఎల్ఎస్-5 వేలం కేంద్రాల అధ్యక్షుడు విలేఖర్లకు తెలిపారు. జంగారెడ్డిగూడెం-1, 2 వేలం కేంద్రాల అధ్యక్షుడు సత్రం వెంకట్రావు, పరిమి రాంబాబు, కొయ్యలగూడెం, గోపాలపురం, దేవరపల్లి రైతు సంఘాల అధ్యక్షుడు కాకర్ల నంది, పిన్నమనేని మధుమోహన్, ఆచంట గోపాలకృష్ణ, కరుటూరి శ్రీనివాసరావులు తెలిపారు.



## డీఎస్పీ ధనుంజయుడును సత్కరించిన మహిళా ప్రముఖులు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డీఎస్పీ ధనుంజయుడు కేంద్ర హోం మంత్రి పరిశోధన ప్రతిభ పురస్కారం (సెంట్రల్ హోం శాఖ ఎక్స్‌లెన్సీ అవార్డు) పొందిన సందర్భంగా గురువారం పట్టణంలో వివిధ హోదాల్లో ఉన్న మహిళలు ఆధ్వర్యంలో చిరుసత్కారం జరిగింది. ఈ సందర్భంగా పుర ప్రముఖ మహిళలు మొక్కలను ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు అన్నపూర్ణాదేవి, పట్టణ వైసీపీ అధ్యక్షురాలు నాగదేవి, మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్, మెప్మా ఆర్పీ నాగలక్ష్మి, పాన్ కార్డు బిజినెస్ హేమలత తదితరులు పాల్గొన్నారు.



## చంద్రయాన్ విజయం

### శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధతకు లభించిన విజయం.

నిడదవోలు ఆగస్టు24 (ప్రభాతవార్త) : చంద్రయాన్3. విజయం పై పూలే అంబేడ్కర్ విజ్ఞానకేంద్రం కన్వీనర్ జువ్వల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు భావితర భవిష్యత్ విద్యార్థులతో. ఇస్రో. భారత శాస్త్రవేత్తలకు అభినందనలు. తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబిలిపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా కాలుమోపిన మహత్తరమైన రోజు దేశంలో శాస్త్రీయ దృక్పథం. హేతుబద్ధతకు లభించిన విజయం అని ఆయన అన్నా రు.ఆరు దశాబ్దాలుగా నిబద్ధత కఠోర శ్రమ అంకిత భావంతో మన శాస్త్రవేత్తలు చేసిన కృషి ఫలితం అని .మన రాష్ట్రంలో శ్రీహరి కోట వేదిక కావడంతెలుగు జాతికి



గర్వకారణం అని అన్నా రు. ఈ కార్యక్రమంలో టీ నానీ లెనిన్ సతీష్ లీలా సరస్వతి కుమార్ రమేష్. వినయ్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష వారోత్సవాలు.

చింతలపూడి ప్రభుత్వ వార్తా ఆగస్టు 24....స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో తెలుగు భాష వారోత్సవాలు మూడవ తేదీ నుండి నుండి29వ వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా ది. 24వ తేదీనన తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాష ఔన్నత్యం గురించి అతిథి ప్రసంగం ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు ఉపన్యాసకులు శ్రీ డా. మల్లెల జయరాజు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని పద్యాల రూపంలో కవితల రూపంలో చమత్కార మాటల తో విద్యార్థులలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి డాక్టర్ జి శ్రీనివాస్,



తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ బి సరస్వతి మరియు చరిత్ర అధ్యాపకులు డా. సంతోష్ మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## శాస్త్రవేత్తలకు అభినందన సభ

అత్తిలి -ఆగస్టు 24( ప్రభాత వార్త ) : విక్రమ్ లాండర్ చంద్రునిపై విజయవంతంగా ల్యాండ్ అవటంపట్ల శాస్త్రవేత్తలను అభినందిస్తూ బల్లిపాడు ఉన్నత పాఠశాలలో సభ నిర్వహించారు .ప్రధానోపాధ్యాయుడు వై .దత్తు అధ్యక్షతన నిర్వహించిన సభలో విద్యార్థులు జయహో ఇస్రో అనే అక్షరా కారంలో కూర్చున్నారు .మేరే భారత్ మహాన్ అని అందరు గర్వంగా తలెత్తుకుని తిరగాల్సిన సమయమిదని అన్నారు .ఈ విజయాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు రమేష్ పురుషోత్తం బాల సుబ్రహ్మణ్యం , సుజాత రాంబాబు శ్రీకాంత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీ

అత్తిలి -ఆగస్టు 24( ప్రభాత వార్త ):ఇస్రో ఆధ్వర్యంలో చంద్రయాన్ 3 విజయవంతం కావటంపట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అత్తిలి జూనియర్ , డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్తిలి లో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు .కళాశాల అధ్యక్ష కార్యదర్శులు దాసం గోవిందరావు , మద్దాల వెంకటేశ్వరరావు శాస్త్రవేత్తలను అభినందించారు .కళాశాల ప్రిన్సిపల్స్ పి .శ్రీరామ శర్మ , డివి .రమణ మూర్తి , అధ్యాపకులు , విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు .

# ప్రతిభకు గోల్డెన్ స్కూలు అవార్డు

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ 2022-23లో జంగారెడ్డిగూడెం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన విద్యార్థులు అత్యధిక ప్రతిభకనబర్చి రాష్ట్ర స్థాయిలో టాపర్స్‌గా నిలిచారని ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి గురువారం విలేఖర్లకు తెలిపారు. ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్‌లో ప్రతిభకనబర్చి విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ సరోజారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన టి.శరణ్య డ్రాయింగ్ ఒలింపియాడ్‌లో స్టేట్ థర్డ్ సాధించి మెడల్, రూ.1200లు నగదు బహుమతి కె.ప్రతిభా సరోజారెడ్డి ఇంగ్లీష్ మీడియంలో స్టేట్ ఫోర్& సాధించి మెడల్, రూ.వెయ్యి, ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో కె.ప్రజ్ఞత సరోజారెడ్డి స్టేట్ ఫోర్త్ సాధించి మెడల్ రూ.700లు నగదు అవార్డులను గెలుచుకున్నారని తెలిపారు. గణితంలో ఎక్స్‌లెన్స్ అవార్డులను దుర్గశ్రీ, డింపుల్ శ్రావణి, ధీరజ్ గెలుచుకున్నారని తెలిపారు. డ్రాయింగ్‌లో హాషిమ్ హంసవర్ధని ఎక్స్‌లెన్స్ అవార్డులను దక్కించుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు నేషనల్ లెవల్‌గోల్డెన్ స్కూలు అవార్డును ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ వారు బహూకరించారని తెలిపారు. అలాగే, బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డును అందించారన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రతిభ స్కూలులో అభినందన సభ జరిగింది. పలువురు బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు గ్రహీత కాసర లక్ష్మీ సరోజారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో



డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, సుభాష్‌రెడ్డి, సింధూషారెడ్డి, ప్రిన్సిపల్ సరోజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## పలువురికి ధర్మరాజు పరామర్శ



నిడమర్రు, ఆగస్టు 24, ప్రభాతవార్త : భీమడోలు మండలం పూళ్ళ గ్రామానికి చెందిన జనసైనికుడు నీలం నాగ రామాంజనేయులు ఇటీవల ప్రమాదంలో చేతికి గాయమైంది. ఈస ందర్భంగా గురువారం ఆయనను జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. రామాంజనేయులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూళ్ళ శివారు నాగేశ్వరపురం గ్రామ జనసైనికుడు షారీన్ ఇటీవల ప్రమాదంలో గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఆయనను ధర్మరాజు పరామర్శించారు. ఆయన వెంట జనసైనికులు ప్రత్తి మదన్, యర్రంశెట్టి రాజా, వర్ధినీడి సాయితేజ, నిమ్మల సాయి, వరికూటి సుబ్బారావు, కుప్పాల నాగేంద్ర, టి.బాలాజీ, వై.బాలాజీ, బన్నీ, స్టాలిన్ తదితరులు ఉన్నారు.

## శ్రీనివాసపురం సర్పంచ్‌గా రాధిక ప్రమాణ స్వీకారం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ తెలిపారు. శ్రీనివాసపురం సర్పంచ్ యడ్లపల్లి రాధిక బుధవారం సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ బాబ్జీ పాల్గొని ప్రసంగించారు. అనంతరం సర్పంచ్ రాధిక మాట్లాడుతూ తన భర్త దుర్గారావు గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో అదే విధంగా అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శి ఈఆర్.శ్రీనివాస్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



### నవరాత్నాల ద్వాయివార్షిక సమావేశం, లబ్ధిదారులకు మరో అవకాశం :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం: ఆగస్టు 24. ప్రభాతవార్త : నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లాలో 4,318 మంది లబ్ధిదారులకు రూ. 5.33 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, గ్రామ, వార్డు సచివాలయాలు, గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. సందర్భంగా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పథకాల లబ్ధి మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో పథకాలు అందించడం జరుగుతోందని తెలిపారు. అర్హత ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి చేకూరకుండా ఉంటే వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే వెరిఫికేషన్ చేసి ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి వివరించారు. వాటిలో జగనన్న అమ్మ ఒడి పథకం కింద 551 మంది లబ్ధిదారులకు రూ. 71.63 లక్షలు, వైఎస్ఆర్ నేతన్న నేస్తం 6 మందికి రూ. 1.44 లక్షలు, వైయస్సార్ రైతు భరోసా 574 అందుకి రూ. 39.01 లక్షలు, ఈబీసీ నేస్తం 264 మంది రూ. 39.60 లక్షలు, జగనన్న చేదోడు 1,028 మందికి రూ. 154.20 లక్షలు, జగనన్న వసతి దీవెన 813 మందికి రూ. 71.17 లక్షలు, జగనన్న విద్యా దీవెన 1,082 మందికి రూ. 156.26 లక్షలు మొత్తం 4,318 మందికి రూ. 533.31 లక్షలను ద్వైవార్షిక లబ్ధి కార్యక్రమం క్రింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కేసిహెచ్ అప్పారావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారి గణపతి రావు, సాంఘిక సంక్షేమ అధికారి శోభారాణి, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## అత్తిలి లో ఆరెస్సెస్ సమావేశం.

అత్తిలి - ఆగష్టు 24( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామంలో గోగులంపేట బీసీ కమ్యూనిటీ హాల్ నందు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఖండ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్తిలి మండలం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ముఖ్య వక్త గా క్షేత్ర సహాప్రచారక్ భరతకుమార్ హిందూ బంధువులందరినీ ఉద్దేశించి ప్రసంగించారు. 27 నుంచి సెప్టెంబర్ 3 వరకు ఆర్ఎస్ఎస్ హిందూ సోదర సోదరీమణులందరూ రక్షాబంధన్ కార్యక్రమం లో పాల్గొనవాలని కోరారు.

## అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

నిడమర్రు, ఆగస్టు 24, ప్రభాతవార్త : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండలంలోని బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వాసుబాబు పీఏ రవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణా కంటే అదనంగా వేతనాలు ఇస్తామని చెప్పారని, ఏడు నెలల నుండి మూడేళ్ల లోపు పిల్లలకు ఫొటో సిస్టమ్ రద్దు చేయాలని, అంగన్‌వాడీ సెంటర్లకు ట్యాబులు ఇవ్వాలని, పని ఒత్తిడికి గురవుతున్నారని, పనిభారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు



జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణరావు, యూనియన్ నాయకులు జాలాది సునీత, టి.వెంకటరమణ, షేక్ రసూల, సీహెచ్.కుమారి, రాధిక, పీవీ.విల్సన్, అరుణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయవంతంపై బీజేపీ నాయకుల హర్షం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు అధ్యక్షతన చంద్రయాన్-3 దక్షిణ ధృవంపై విజయవంతంగా విక్రమ్ రోవర్‌ను దించిన దేశంగా భారతదేశ కీర్తిపతాకాన్ని ప్రపంచ వ్యాప్తంగా మన ఇస్రో శాస్త్రవేత్తలు పనిచేసిన తీరు పట్ల అభినందనలు తెలిపారు. స్థానిక గంగానమ్మ గుడి సెంటర్‌లో మిఠాయిలు పంచారు. సీనియర్ నాయకులు మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయులు గర్వించదగ్గ విషయమని, దేశ ప్రజలందరూ సంతోషాన్ని పంచుకోవలసిన రోజని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు పీసపాటి



రామలక్ష్మి, ఓబీసీ మోర్చా పట్టణాధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, బాబూరావు, ఆర్టీఐ సెల్ కన్వీనర్ మాడా రామ్మోహన్‌రావు, బోనగిరి రానా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్ విజయోత్సవ ర్యాలీ

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం చంద్రయాన్-3 విజయోత్సవ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సంస్థ కరస్పాండెంట్ జగన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చంద్రయాన్ విజయోత్సవానికి కృషి చేసిన శాస్త్రవేత్తలను అభినందించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండ్ కూడలి వరకు జయహో భారత్ నినాదాలతో రెండు వేల మంది విద్యార్థులు భారీ ప్రదర్శన జరిగింది.



## రైతు ఉత్పత్తిదారుల సంస్థలతో (ఎఫ్ పిఓ) రైతుల ఆదాయం రెట్టింపు

### -రైతు ఉత్పత్తిదారుల అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో రైతుల యొక్క ఆదాయం పెంపొందించే దిశగా విస్తృతంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లను (ఎఫ్ పిఒ) ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉద్యానశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక యంపిడిఓ కార్యాలయం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉత్పత్తి మరియు మార్కెటింగ్ లో స్కేల్ ఆఫ్ స్కేల్ ను ఉపయోగించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యాన్ని సాధించడంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు(ఎఫ్ పిఓలు) కీలక మన్నారు. దీర్ఘకాలికంగా ఆదాయ-ఆధారిత వ్యవసాయానికి ఎఫ్ పిఓలు భరోసా ఇస్తాయన్నారు. ఇది వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును తగ్గించడం ద్వారా రైతులకు ఎక్కువ డబ్బు సంపాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ఉద్యాన పంటలకు అధిక లాబాలు అందించేలా తోడ్పడటానికి ఉద్యాన శాఖ



అధికారులు కృషి చేయాలన్నారు. ఎఫ్ పిఓ గ్రూపులకు ఏఐఎఫ్ పథకం కింద కలెక్షన్ సెంటర్ మరియు కోల్డ్ రూమ్ కింద 75 శాతం సబ్సిడీతో అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పిఎఫ్ యం ఎఫ్ ఇ పథకం కింద 35 శాతం సబ్సిడీతో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవచ్చునని 10 లక్షలు రూపాయలు ఒక యూనిట్ కు ఇవ్వబడుతుందని వివరించారు. రైతులకు డైరెక్ట్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కంటే ప్రొసెస్సెడ్ ఫుడ్స్ ద్వారా లాభదాయకమని, వారియొక్క వార్షిక ఆదాయం ఎక్కువగా పెరుగుతుందని వివరించారు. సమావేశంలో సిడిబి డిప్యూటీ డైరెక్టర్ ఎస్. కుమార్, ఎపిఎఫ్ పిఎస్ జోనల్ మేనేజరు కెజె.మారుతీ, ఉద్యాన శాఖ డిప్యూటీ డెరెక్టర్ డా. ఎస్.రామ్మోహన్, నాబార్డ్ డిడిఎం నవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ అభ్యర్థుల ఈవెంట్లలో అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాం : డిఐజి అశోక్ వెల్లడి

ప్రభాతవార్త-ఏలూరు : వర్షాలు వలన సబ్ ఇన్స్పెక్టర్ దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో అన్ని చర్యలు తీసుకుంటునట్లు ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి.అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఏలూరు రేంజి పరిధిలో సివిల్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు (పురుషులు/మహిళలు), ఏపియస్పి అర్ఎస్ఐ పురుషుల ఉద్యోగాలకు ప్రిలిమినరీ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు ఫిజికల్ మేజేర్మెంట్ పరీక్ష (పిఎంటి) ఫిజికల్ ఎఫిషయన్స్ పరీక్షలను ఈ నెల 25వ తేదీ నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఏలూరు రేంజ్ పరిధిలోని



6 జిల్లాల అభ్యర్థులకు ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఈవెంట్స్ నిర్వహించే పెరేడ్ గ్రౌండ్ ప్రాంతాన్ని డిఐజి అశోక్ కుమార్ క్షేత్రస్థాయిలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజేవి.భాస్కర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ శేఖర్, ఆర్ఐ పవన్ కుమార్ లతో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహణకు హాజరైన డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఏఆర్ అర్ఐలు, పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోటీలను నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈవెంట్లకు హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఈవెంట్లకు ఎటువంటి ఆటంకం ఏర్పడకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని డీఐజీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి. భాస్కర రావు, డిఎస్పీ నున్న మురళీకృష్ణ, డిటిసి డిఎస్పీ కె.ప్రభాకర రావు, విజయ్ పాల్, ఏలూరు రేంజ్ కార్యాలయం మేనేజర్ నాగ రాజు, పిఏ సాయిరాం, కార్యాలయ సిబ్బంది సతీష్, రత్నానంద్, శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ అర్ఐ పవన్ కుమార్, రాంబాబు ఇన్స్పెక్టర్ బోనం ఆది ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాంబాబు, ఎస్ఐ రిజ్వన్, అర్ఎస్ఐ సుధాకర్ రెడ్డి, నాగేంద్ర, వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకెరు లో మహాశక్తి చైతన్య రథయాత్ర

అత్తిలి - ఆగష్టు 24( ప్రభాత వార్త ):తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోహా 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై ప్రజలకుహా అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఇరగవరం మండలం పేకెరు గ్రామంలో తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. . ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు గారు మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో స్త్రీలకు ప్రాముఖ్యతను ఇవ్వడం జరిగిందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా అధ్యక్షురాలు తామరపు రమణమ్మ, కుప్పాల ఇందిరా దేవి,కునుకు సత్తిబాబు,వేంద్ర నాగు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్క సాయి బాబా,సత్తి సూర్యప్రకాష్, కొల్లు అప్పారావు,కట్టా వెంకటరావుహాపాల్గొన్నారు.

# చంద్రయాన్ విజయ వంతంపై అన్నదానం



అత్తిలి –ఆగస్టు 24( ప్రభాత వార్త ):చంద్రాయన్ 3 ప్రయోగం విజయవంతమైనందుకు ,భారతదేశ ఖ్యాతిని ప్రపంచదేశాలలో చాటినందుకు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ దుబాయ్ లో ఉంటున్న అత్తిలి వాసి కొల్లి రాము యాదవ్ అత్తిలి టిడిపి కార్యాలయంవద్ద ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న కాంటీన్లో పేదలకు అన్నదానం చేశారు. అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ,జిల్లాబిసి సెల్ కార్యదర్శి కానగాని హనుమంతరావు, మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యన్నారాయణ, నియోజకవర్గ తెలుగుయువత కార్యదర్శి కొరిపల్లి హరి,మండల బిసి సెల్ అధ్యక్షుడు వర్రే శ్రీను,బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు, దాసరి నాగరాజు, బడేటి సత్రామూర్తి, చిట్టాల పార్వతి,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్లుకు దరఖాస్తు చేసుకోండి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం ఆగస్టు 24. ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లాలో ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల నియామకానికి పొరుగు సేవల పద్ధతిలో దరఖాస్తులు కోరుచున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటన తెలిపారుఅన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, కలెక్టరేట్లో ఎన్నికల విధులు నివర్తించడానికి ఎనిమిది (8) డేటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు. https:// westgodavari.ap.gov.in పశ్చిమ గోదావరి జిల్లా అధికారిక వెబ్సైట్ లో దరఖాస్తును ఆన్లైన్లో చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు ఆగస్టు 27,2023 ను చివరి తేదీగా ప్రకటించడం జరిగిందన్నారు. ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టునకు రెమ్యూనరేషన్ గా రూ.18,500/- నెలకు చెల్లించడం జరుగుతుందన్నారు. రాత పరీక్ష ద్వారా అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని, రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. కంప్యూటర్ ఆపరేటర్ %ఆ% ఐటి సెక్టార్లో కనీసం రెండు సంవత్సరాల అనుభవం ఉండి సర్టిఫికేట్ కలిగివున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ సమయంలో ఐదు శాతం వెయిటేజీ మార్కులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అమల్లో ఉన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించడం జరుగుతుందన్నారు. అభ్యర్థి వయస్సు 21 నుండి 35 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగినవారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులుగా నిర్ణయించడం అయిందన్నారు. బ్యాచిలర్ డిగ్రీతో పాటు పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్ (పి జి డి సి ఏ) లేక బీసీఏ/ బీఎస్సీ కంప్యూటర్స్/ బిఇ (సి ఎస్ ఇ లేక ఐటి) / ఎంసీఏ విద్యా అర్హత కలిగి ఉండి, ఆంగ్లంలో మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన ఉండాలన్నారు. విద్యా ధృవీకరణ పత్రాలను ఏదైనా గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించి సమర్పించాలన్నారు. నియామకం పొందిన అభ్యర్థి పనితీరును బట్టి ఒక సంవత్సరం తర్వాత పొడిగింపు ఉంటుందన్నారు. ఏ విధంగానైనా ప్రభావితం చేయడానికి ప్రయత్నించే అభ్యర్థుల దరఖాస్తులు తిరస్కరించబడతాయని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు విక్టర్? తెలియజేసిన శ్రీ సత్యసాయి విద్యాగిరి స్కూల్ విద్యార్థులు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని సిహెచ్ పోతేపల్లి గ్రామం లోని శ్రీ సత్య సాయి విద్యాగిరి హై స్కూల్ నందు విద్యార్థులతో వినూత్న రీతిలో చంద్రయాన్ 3 ల్యాండింగ్ సందర్భంగా,ప్రయోగం విజయవంతం అయినందుకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు శాస్త్రవేత్తలకు విక్టర్ రూపం లో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి కిషోర్, ప్రిన్సిపాల్ గోటూరి శేఖరం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎం జాన్, వి వెంకట్రావు, ఆర్పనేజ్ ఇన్చార్జ్ మ్యాథ్స్ టీచర్ కె రవి కుమార్,హాస్టల్ వార్డెన్ బయాలజీ టీచర్ జి అనంత,ఎం దివ్య,ల్ పవన్ కళ్యాణ్,టీ ప్రవళిక, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి భద్రత హెల్మెట్



ప్రభాతవార్త పాలకొల్లు : వాహనం నడిపేవారు స్త్రీ పురుషులు హెల్మెట్ ధరించడం వారికే కాదు వారి కుటుంబానికి ఎంతో భద్రత అని అటు ప్రాణానికి ఇటు కుటుంబానికి కూడా హెల్మెట్ రక్షణగా నిధిస్తుందని పాలకొల్లు టౌన్ ఎస్సై ఎస్ ముత్యాలరావు తెలిపారు .ప్రయాణంలో పెరుగుతున్న వేగానికి రోడ్లపై రద్దీకి హెల్మెట్ లేకుండా ప్రయాణించడం తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది అన్నారు. గత రెండు మూడు నెలలుగా జరిగిన భీమవరం జిల్లాలోని రోడ్డు ప్రమాదాలను గమనిస్తే ఎందరో యువకులు కుటుంబ పెద్దలు ప్రాణాలను పోగొట్టుకోవడం జరిగిందని హెల్మెట్ ధరించడాని భారంగా కాకుండా రక్షణగా భావించాలన్నారు .కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు చనిపోతే ఆ కుటుంబం ఆర్థికంగా గొప్ప కూలిపోతుందని ఎందుకు ఎన్నో కుటుంబాలు నిదర్శనంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా యువత వాహన వేగాన్ని తగ్గించుకోవాలని మద్యం సేవించి వాహనం నడపకూడదని హెల్మెట్ లేకుండా వాహనం నడప టం ఎంతైనా నష్టమని గుర్తించాలి అన్నారు. జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ చేసిన సూచనలు మేర హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిని నిరోధించడం జరుగుతుందని ఎవరు దీనిని ఇబ్బందిగా భావించకుండా కర్తవ్యం గా భావించాలన్నారు. ప్రజల ప్రాణాలను గుర్తించి హెల్మెట్ దారుణ అనేదాన్ని ఎస్పీ రవి ప్రకాష్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని దీనిని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.

# వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి

ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలం లోని దొరసానిపాడు గ్రామంలో గురువారం ఉదయం వైఎస్ఆర్సిపి కార్యకర్త బిరుదుగడ్డ కళ్యాణ్ వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు,ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు బొండాడ వెంకన్న బాబు,సొసైటీ చైర్మన్ గుర్రాలు లక్ష్మణ్,మరియు ద్వారకా తిరుమల మండల వైఎస్ఆర్సిపి నాయకులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# యానిమేటర్ల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి కారుమూరి

.తణుకు , అత్తిలి –ఆగష్టు 24( ప్రభాత వార్త ): వైఎస్సార్ క్రాంతి పథం లో పనిచేస్తున్న యానిమేటర్ల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు లో మంత్రి కారుమూరిని యానిమేటర్లు కలుసుకుని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందచేశారు. యానిమేటర్ల ఉద్యోగ భద్రత కల్పిస్తూ అర్హులకు పదోన్నతులు కల్పించాలని కోరారు .కనీస వేతనం 25 వేలు ఇవ్వాలని కోరారు .భీమా సదుపాయం కల్పించాలని సంవత్సరాల వయోపరిమితి రద్దు చేయాలని , 2020 నుండి నమోదు ఐన గ్రామ సంఘాలకు యానిమేటర్ల జీతాలు జనరేట్ చేయాలని కోరారు.

# మాజీ మంత్రి కొత్తపల్లి జన్మదిన వేడుకలు



ప్రభాతవార్త నరసాపురం : సీనియర్ రాజకీయ నాయకులు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు పుట్టినరోజు వేడుకలు అభిమానుల మధ్య అత్యంత సంబరంగా జరిగాయి. నర్సాపురం మొగల్తూరు పాలకొల్లు భీమవరం ప్రాంతాలతో పాటు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కోనసీమ నుండి ఆయన అభిమానులు పుట్టినరోజు వేడుకలకు తరలివచ్చారు. అన్ని రాజకీయ పార్టీల వారు అన్ని సామాజిక వర్గాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన ను పూలమాలతో గజమాలలతో పూల కిరీటాలతో అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన పట్ల చూపిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు ఎర్రం శెట్టి బాబులు వన్ ఎం రెడ్డి శ్రీనివాస్ మురళి దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జనసేన తెలుగుదేశం వైసిపి పార్టీలతో పార్టీ సర్పంచులు టీజీలు కౌన్సిలర్లు మాజీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అసైన్డ్ ల్యాండ్ భూముల జాబితా రికార్డులను పకడ్బందీగా పరిశీలించండి : ఆర్డిఓ కిషోర్



ప్రభాతవార్త–ఏలూరు : నిషేధిత భూముల జాబితా నుండి తొలగించేందుకు అవసరమైన ప్రతిపాధనలు సంబంధించి విధి విధానాలు తెలియపరిచేందుకు గురువారం స్థానిక గిరిజన భవన్ లో ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఏలూరు డివిజన్ లోని 11 మండలాలకు చెందిన తహశీల్దార్లు, విఆర్ఓలు హాజరయ్యారు. 2003 ముందు అసైన్డ్ ల్యాండ్ నిషేధిత భూములు జాబితా నుండి తొలగించే ప్రక్రియకు సంబంధించి ప్రతిపాధనలను స్క్రూట్నికి సంబంధించి విధి విధానాలను ఆయన వివరించారు. సంబంధిత భూముల రికార్డులను పరిశీలించడంతో పాటు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి భూముల సర్వే నెంబరు, విస్తీర్ణం తెలియజేయాలన్నారు.



**ఎన్టీఆర్ టిడ్కో ఇళ్ళ వద్ద నుండి బస్సు స్టాండ్ వరకు ఉచిత అటో ప్రారంభం .పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కాలనీవాసులు ఎమ్మెల్యేను అభినందించారు. పాలకొల్లు ప్రభాతవార్త**

# ప్రజారోగ్య పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం : ఎమ్మెల్యే ఆళ్ల నాని



**ప్రభాతవార్త– ఏలూరు :** ప్రజారోగ్య పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. స్థానిక 15వ డివిజన్ లో 81.74 లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తున్నామని, ఈ మేరకు అన్ని ప్రభుత్వాసుపత్రులలోనూ అధునాతన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో రోగ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు వీలుగా వైద్య పరికరాలను అందుబాటులోకి ఉంచామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్ సుధీర్ బాబు, కార్పొరేటర్ తంగెళ్ల రాము, కో–ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, పలువురు కార్పొరేటర్లు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రకు తరలి రండి



చాట్రాయి, ఆగస్టు24, ప్రభాతవార్త : యువగళం పేరుతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తూ నూజివీడుకు నూజివీడుకు చేరుకుంటున్న సందర్భంగా ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలిరావాలనిఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మందపాటి బసవ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ అభిమానులు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండ కట్టేందుకు తరలిరావాలన్నారు.రైతు వ్యతిరేక విధానాలపై లోకేష్ స్పందిస్తారని చెప్పారు. ముఖ్యంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం 70 శాతం పనులు పూర్తి చేసినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో ఒక తట్ట మట్టి కూడా తీయలేదని చెప్పారు. మెట్టపంట రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో నాడు తెలుగుదేశం ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని చెప్పారు. అదే విధంగా వ్యవసాయ విద్యుత్తు మోటర్ కు మీటర్లు పెట్టాలని ఆలోచన విరమించుకునేందుకు రైతు వాణి వినిపించాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి : కలెక్టర్ ప్రశాంతి




భీమవరం ఆగస్టు 24 ప్రభాతవార్త : రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం, రీసర్వే ప్రక్రియ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.జాషువా, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద రీసర్వే ప్రక్రియను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మొదటి దశలో 16 గ్రామాలు రీసర్వే ప్రక్రియ పూర్తి కావడం జరగగా, ఆయా గ్రామాల్లో పాసు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి కావడం జరిగిందన్నారు. రెండవ దశలో 54 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఆయా గ్రామాల్లో రీసర్వే పనులు వేగంగా చేపట్టాలన్నారు. ఈ సర్వే పూర్తయిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్దేశిత గడువులోగా రీసర్వే కింద అన్ని రకాల ప్రక్రియలను పూర్తి చేయాలని, ఈ విషయమై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# టీడీపీ తోనే మహిళలకు భరోసా



పోడూరు, ఆగస్టు 24, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా బాధ్యతల చేపడితేనే మహిళలకు భరోసా లభిస్తుందని రాష్ట్ర జిల్లా ఉపాధ్యక్షురాలు కర్నెన రోజారమణి పేర్కొన్నారు. జిన్నూరు లో గురువారం మహాశక్తి కార్యక్రమన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలో "మహాశక్తి" పేరుతో మహిళలకు ఉన్న ప్రాధాన్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, భూపతి రాజు సత్యనారాయణ రాజు, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, వల్లూరి మాధురి, బొక్క కనకదుర్గ, బాలం వరలక్ష్మి, గుబ్బల యశోద, గుబ్బల మహాలక్ష్మి, తోకలపూడి లక్ష్మి తదితర తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తే రెట్టింపు సంక్షేమ అమలు చేస్తాం




పెనుమంట్ర, ఆగస్టు–24, ప్రభాతవార్త: రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో రెట్టింపు సంక్షేమ అమలు చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మల్లిపూడి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే రెట్టింపు సంక్షేమంతో పాటు తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది చదువుకోవడానికి ఏటా రూ.15 వేల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం నెలకు రూ.1500 అక్కౌంట్లలో వేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. యువగళం పేరిట నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేలు భృతితో పాటు రానున్న ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత : జడ్పీ చైర్మన్



ప్రభాతవార్త–ఏలూరు : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా పరిషత్ చైర్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సత్రంపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను గురువారం జెడ్పీ చైర్ పర్సన్ పర్సన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాల తరగతులు, విద్యా బోధన, పారిశుధ్యం, టాయిలెట్ల నిర్వహణ వైద్య సిబ్బంది విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, ఏటా విద్యారంగానికి వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు–నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించిందన్నారు

# ఇస్రో శాస్త్రజ్ఞులకు అభినందనలు



భీమవరం ఆగష్టు 24 ప్రభాతవార్త : చంద్రయాన్–3 విజయవంతంగా చంద్రునిపై ప్రవేశపెట్టిన భారతదేశ ఇస్రో శాస్త్రవేత్తలకు భీమవరం పట్టణ టిడిపి అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ఈరోజు భీమవరం పట్టణ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో టిడిపి డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరగని నారాయణమ్మ మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్–3 విక్రం రోవర్ చంద్రుని పైకి సురక్షితంగా ప్రవేశించి భారతదేశ ఘనతను ప్రపంచానికి చాటిందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భీమవరం మండల పార్టీ అధ్యక్షుడు రేవు వెంకన్న అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు టిడిపి నాయకులు మాదాసు కనకదుర్గ ఎస్డి నసీమాబేగం ఎండి షబీనా బి.పద్మ గునుపూడి తిరుపాల్ మైలాబత్తుల ఐజాక్ బాబు యద్దు ఏసుపాదం ఎండి నౌషాద్ కోళ్ల నాగబాబు గంటా త్రిమూర్తులు చల్లబోయిన గోవింద్ మల్లువలస రాము బొడ్డు మోహన్ కోళ్ల సీతారాం గొంతిన శ్రీనివాస్ సత్తివాడ హరిబాబు పడమట సోమేశ్వరరావు అంగర వెంకటేశ్వరరావు కటికల పల్లారావు పామర్తి వెంకటరామయ్య విజ్జురోతు రాఘవులు లంకి చిన్ని భూపతిరాజు బుజ్జిరాజు బొక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్ విజయం మనదేశ ఘనత - డాక్టర్ రాజ్యలక్ష్మి.



భీమవరం ఆగష్టు 24 ప్రభాతవార్త : చంద్రయాన్–3 విజయవంతంగా చంద్రునిపై ప్రవేశపెట్టిన భారతదేశ ఇస్రో శాస్త్రవేత్తలకు తెలుగుదేశంపార్టీ తరఫున శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతున్నామని ఏపీ మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పశ్చిమగోదావరిజిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి తెలిపారు. ఈరోజు భీమవరం పట్టణంలో 23,24 వార్డులలో నిర్వహించిన మహాశక్తి చైతన్య రథయాత్రలో పాల్గొన్న రాజ్యలక్ష్మి మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చేపట్టిన చంద్రయాన్–3 విక్రం రోవర్ చంద్రుని పైకి సురక్షితంగా ప్రవేశించి భారతదేశ ఘనతను ప్రపంచానికి చాటిందన్నారు. మహాశక్తి కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలకు చంద్రబాబు ప్రకటించిన మహిళ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు అంగన్వాడి డ్వాక్రా సంఘాల ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ మాజీ కౌన్సిలర్ యాళ్ల వెంకటేశ్వరరావు నాయకులు మాదాసు కనకదుర్గ ఎస్డి నసీమాబేగం ఎండి షబీనా బి.పద్మ గంధం రాధా కోళ్ల నాగబాబు గంటా త్రిమూర్తులు గొంతిన శ్రీనివాస్ కటికల పుల్లారావు పామర్తి వెంకటరామయ్య విజ్జురోతు రాఘవులు లంకి చిన్ని భూపతిరాజు బుజ్జిరాజు బొక్క శ్రీనివాస్ స్థానిక పార్టీ నాయకులు మహిళలుతదితరులు పాల్గొన్నారు.

# ఆహారంలో నాణ్యత ప్రమాణాలకు



# ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణ తప్పనిసరి

## సంస్థ సి ఇ ఓ కమలవర్ధనరావు

**తిరుపతిరూరల్, ఆగష్టు24 ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన ఆహార నాణ్యత ప్రమాణాలను అమలు చేసి, ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత ఫుడ్ సెఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) ఫుడ్ సెఫ్టీ శాఖల అధికారులపై ఉందని ఎఫ్ఎస్ఎస్ఎఐ సి.ఈ.ఓ కమలవర్ధనరావు అన్నారు. గురువారం తాజ్ హోటల్లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సెఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన 41వ సెంట్రల్ అడ్వజరీ కమిటీ (సిఎసి) సమావేశంలో ఎఫ్ఎస్ఎస్ఎఐ సి.ఈ.ఓ కమలవర్ధనరావు మాట్లాడుతూ ప్రపంచ పటంలో భారతదేశ ప్రతిష్టను అత్యున్నతస్థాయికి పెంచిన చంద్రయాన్-3 విజయాన్ని కొనియాడుతూ చందమామ దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన ఇస్రో చైర్మెన్, సిబ్బందికి, దేశంలో వివిధ రంగాలను పురోగతివైపు నడిపిస్తున్న భారతదేశ ఖ్యాతి ఇనుమడింపజేసే కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రపంచ దేశాలకు దిక్సూచిగా నిలిచిన ప్రధాని నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఆహార భద్రతను అమలు చేయడం అని, ఈ సెంట్రల్ అడ్వజరీ కమిటీలో దాదాపు 60మంది ప్రతినిధులు ఉంటారని, ఎఫ్ఎస్ఎస్ఎఐ, సిఎసి సమావేశాల నుండి సూచనలు, అభిప్రాయాలను తీసుకుని, ఆహార భద్రతా చట్టం 2006 నియమాలు, నిబంధనలలో నిరంతర ప్రాతిపదికన మార్పులను చేస్తూ ఆహారంలో నాణ్యత ప్రమాణాలు అమలైయ్యేల పర్యవేక్షించడం జరుగుతుం దన్నారు. 21 సైంటిపిక్ ప్యానల్స్ ఏర్పాటుతో సుమారు 200 మంది శాస్త్రవేత్తలు, మనిషి తీసుకునే మందులు కాకుండా ఇతర ఆహార పదార్థాల ప్రమాణాలను స్టాండరైజ్ చేసి, నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించి వాటిని చట్ట పరిధిలో నియంత్రించి, పర్యవేక్షించి ప్రజల ఆరోగ్యాన్ని ఫుడ్ సెఫ్టీ అధికారుల బాధ్యత అన్నారు. దేశంలో ఫుడ్ సెఫ్టీ కమిషనర్ల పరిధిలో తినుబండారాలు, ఆహార పదార్థాలు తయారు చేసే, విక్రయించే ఆపరేటర్లు, ఏజన్సీలు దేశ వ్యాప్తంగా సుమారు 72 నుండి 75 లక్షల ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు, కేంద్ర, రాష్ట్రాలలో లైసెన్స్ లు పొంది, రిజిష్టర్ చేసుకుని ఉన్నారని తెలిపారు. అలాగే 5స్టార్ హోటల్స్ నుండి చిన్నస్థాయి దుకాణాలలో ఆహార పదార్థాల తయారీ, నిల్వ, సరఫరా అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, నాణ్యతా ప్రమాణాలు అమలయ్యేలా ఫుడ్ సెఫ్టీ కమిషనర్లు చూడాలన్నారు. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జూన్ 7న న్యూడిల్లీలో సైంటిఫిక్ ఇన్స్టిట్యూట్‌ల ప్రతినిధులతో ఫుడ్ సెఫ్టీ ప్రతినిధులతో, అధికారులతో ఫలవంతమైన సమీక్షా సమావేశం నిర్వహించి ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు, ఎఫ్ ఓ పి ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ రకాల ఆహార పదార్థాలకు నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించే దిశలో జనవరిలో బాస్మతి బియ్యం ప్రమాణాలను నిర్ధారించడం జరిగిందన్నారు. 2023ను అంతర్జాతీయ మిల్లెట్ (చిరు ధాన్యాలు) పెద్దఎత్తున ప్రోత్సహించడం జరిగిందని, ప్రపంచంలోనే మన దేశం మిల్లెట్స్ ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉందన్నారు. 14 రకాల చిరుధాన్యాల నాణ్యతా ప్రమాణాలను స్టాండరైజ్డ్ చేసి ఈ-బుక్‌లెట్‌ను ప్రధాని విడుదల చేయడం జరిగిందన్నారు. మిల్లెట్స్ ఉత్పత్తిలో మన దేశంలో 14.5 మిలియన్ టన్నులు ఉందన్నారు. సైంటిఫిక్ ఫ్యానెల్ కమిటీ ఆధ్వర్యంలో ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలను నిర్ధారించడం కొరకు పంపిన ప్రతిపాదనలను ఎఫ్ఎస్ఎస్ఎఐ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పలు సమీక్షించి, ప్రజాస్వామ్యబద్దంగా నాణ్యత ప్రమాణాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు. న్యూట్రాసిటికల్‌ను కూడా నిరంతర పర్యవేక్షణతో ప్రమాణాలను నిర్ధారణ చేసి ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రోబయోటిక్, ప్రీ బయోటిక్, సప్లిమెంట్ పదార్థాలను నిర్ధారించడం జరుగుతుందన్నారు. కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయంపై కూడా ఫిర్యాదులు అందుతున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాల్సి బాధ్యత ఫుడ్ సెఫ్టీ అధికారులపై ఉందన్నారు. గణాంకాల మేరకు గర్భవతులలో 45 నుండి 47 శాతం ఎనీమియా ఉందని, దీనిని అధిగమించేందుకు, ఈ మధ్యకాలంలో పేదలకు పంపిణి చేసే పి.డి.ఎస్. రైస్‌ను ఫోర్టిఫైడ్ రైస్‌గా, ఐరన్ పోలిక్ యాసిడ్ సప్లిమెంట్‌తో కలిపి గర్భవతులకు, పాఠశాల విద్యార్థులకు అందించటానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులలో రక్తహీనత, మాల్ న్యుట్రీషన్‌ను నియంత్రించటానికి చర్యలు చేపడుతూ నాణ్యత ప్రమాణాలు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. పంట పోలాల్లో పురుగు మందులు వాడకం తగ్గించాలన్నారు. తిరుమలలోప్రసాదం, అన్న ప్రసాదం, అన్నదానంలో వాడే బియ్యం, నెయ్యి, నూనె, ఇతర పదార్థాలు సేంద్రీయ ఉత్పత్తులను వాడుతున్నామని టిటిడి ఇవో తెలుపగా సంతోషించదగ్గ విషయమన్నారు. తిరుమల, తిరుపతిలో ఒక శాశ్వత ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు, సిబ్బందికి శిక్షణ ఉంటే బాగుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో (ఐఆర్ఎస్) ఎఫ్ఎస్ఎస్ఎఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇనోషి శర్మ, క్వాలిటీ అండ్ అస్యూరెన్స్ విభాగం సలహాదారు సత్యన్‌కుమార్ పాండా, వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల ఫుడ్ సేఫ్టీ కమీషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి



కొట్టు సత్యనారాయణ దంపతులకు చిత్రపటాన్ని భహుకరిస్తున్న ఇఒ లవన్న

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు24,ప్రభాతవార్త** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను గురువారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారాయణ కుటుంబ సమేతంగా మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా న్నరు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ కార్యనిర్వహణాదికారి, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్ధ ప్రసాదాలు అందించారు. తదుపరి ఆలయ ఈఓ లవన్న శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు. శ్రీశైలక్షేత్రం భూమండలానికి నాబిస్థానం:-శ్రీశైలక్షేత్రం భూమండలానికి నాబిస్థానం అని ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పునర్ధుఘ్గాటించారు. ఈక్రమంలో ఆయన గురువారంనాడు శ్రీశైలం మల్లన్న దర్శనానంతరం భ్రమరాంబా అతిది గృహం నందు విలేఖర్లతో మాట్లడారు. శ్రీశైలక్షేత్ర పరిశోదన మండలిని ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాల నుండి ప్రముఖులను, శాస్త్రజ్ఞునులను పిలవడం జరిగిందని తెలిపారు. మొదటి సమావేశం నిర వ్హహించడం జరిగిందని అన్నారు. శ్రీశైలక్షేత్ర పరిశోదన మండలిపైన సమావేశం నిర్వహించడం జరిగిందని వివరించారు. శ్రీశైలం ఆలయం చుట్టు నిర్మించిన శిల్పా ప్రాకారం పౌరానికంగా, చారిత్రాత్మకంగా ఎంతో విలువైనది, అరుదైనది అ శిల్పాలను విడియే గ్రఫీ, పోటోగ్రఫీ ద్వారా వ్యాక్యనంలో సిద్దం చేయటం ఆ శిల్పాకళల యొక్క పుస_్తకరూపంగా ముద్రించి భక్తులకు, ఈ తరంవారికి అందిచడం అన్నది ప్రదాన అంశం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్.లవన్న పాల్గొన్నారు.

# ఆర్థిక సంఘం నిధులతో నాణ్యతలేని రోడ్లు

## జగ్గయ్యపేట మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులపై తక్షణ చర్యకు విజిలెన్స్ ఆదేశం



**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త** : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు కలసి నాణ్యతలేని రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేశారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు తదుకు నిధులు దుర్వినియోగం చేశారని, నాణ్యత లేకుండా, ప్రభుత్వం నిర్ధేశించిన ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యం చేశారని ముగ్గురు ఇంజనీరింగ్ అధికారులు ఇరువురు కాంట్రాక్టర్లపై చర్యలకు ఆదేశాలు జారీచేశారు. మున్సిపల్ నూతన పాలకవర్గం అధికారంలోకి వచ్చిన కొత్తలో పర్యవేక్షణ లోపిస్తూ జరిగిన పనుల్లోని లోపాలు వెలుగులోకి వచ్చాయి. సేకరించిన సమాచారం ప్రకారం 2022 జనవరి నెలలో 14వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు రూ.1.20 కోట్లతో జగ్గయ్యపేట పట్టణంలో పలు అభివృద్ధి పరమైన నిర్మాణ పనులు నిర్వహించారు. అయితే ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాసిరకం రోడ్లు వేశారని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు అందటంతో ధనంబోడు వద్ద జరిగిన పనులపై అధికారులు విచారణ జరిపారు. రూల్ 24 ఆర్/డబ్ల్యూ ఏపిసిఎస్ (సిసి అండ్ ఎ) అగైనెస్ట్ సెర్వింగ్ అఫీషియల్స్ కింద మున్సిపల్ ఏఇ డి హనుమంతరావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, విజయవాడ పబ్లిక్ హెల్త్ ఇఇ డి భూషణంలపై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లి చీఫ్ ఇంజనీర్ వారికి విజిలెన్స్ అధికారులు దర్యాప్తు నివేదిక పంపారు. తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని అలాగే పనులు చేసిన ఏజెన్సీ నుండి రూ.58,95,102లు రికవరీ చెయ్యాలని నివేదికలో పేర్కొన్నారు. ఏజెన్సీకి సంబంధించిన కె శ్రీహరి, ఏ రమేష్‌ల నుండి రికవరీ చెయ్యాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వై శ్రీలక్ష్మి పబ్లిక్‌హెల్త్ చీఫ్ ఇంజనీర్‌కు 187 పేజీల దర్యాప్తు, నిర్ధారణల నివేదికను జారీచేశారు.

# చిన్నారిపై అత్యాచారం నిందితుడు పరార్

**వరికుంటపాడు(నెల్లూరు),ఆగస్ట్24,ప్రభాతవార్త:** అభం శుభం తెలియని ఆరేళ్ళ చిన్నారిపై ఓదుర్మార్గుడు అత్యాచారం చేసిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వరి కుంటపాడు మండలకేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కావలి డి.ఎస్.పి వెంకట రమణ తెలిపిన వివరాలమేరకు.. మండల కేంద్రమైన ఎస్.టి కాలనీలో ఆరేళ్ల చిన్నారిపై అదేకాలనీలో నివాసముంటున్న పాపకు పెద నాన్న వరుసయ్యే సవరం మాల్యాద్రి తిను బండారాలు కొనిస్తానంటూ మాయమాటలు చెప్పి చిన్నారినితీసుకొని ఊరిచివరవద్దనున్న కల్లు దుకాణంలో కల్లు సేవించి అక్కడనుండి కనియంపాడు రోడ్‌లోకి పాపను తీసుకువెళ్ళి అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిపాడు. పాపకోసం వెతికి తల్లికి కనియంపాడు రోడ్‌వద్ద ఏడుస్తూ వస్తున్నపాప తనసైగలతో జరిగిన విషయాన్ని తల్లికి తెలియజేసింది. నిందితుడ్ని తల్లి నిలదీయడంతో అక్కడనుండి పరార య్యాడు. తల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. కావలి డి.ఎస్.పి ఆద్యర్యంలో విచారణ చేపట్టారు. చిన్నారిని వైద్యపరీక్షలకోసం ఆత్మ కూరు ప్రభుత్వాసుపత్రికి తరలించామని నింది తుడ్ని త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు.

# 26న కోటి వృక్షార్చన జయప్రదం చేయండి

## చిలుకూరు ఫారెస్టు బ్లాక్- మంచిరేవులలో ఫారెస్టు ట్రెక్ పార్కును ప్రారంభించి, మొక్కలు నాటనున్న సిఎం కెసిఆర్: మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ముగింపు సంద ర్భంగా ఈనెల 26న నిర్వహించే కోటి వృక్షార్చన ఒక రోజు ఒక కోటి మొక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అటవీ, పర్యా వరణ, న్యాయ, దేవా దా య శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యా ప్తంగా ఈ కార్య క్రమాన్ని పండగ వాతా వరణంలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని కార్యచరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయా జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేలా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అన్ని వర్గాల ప్రజల కోటి వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటాలన్నారు. విద్యా సంస్థలు, యువతను భాగస్వాములను చేయాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కోటి వృక్షార్చన సందర్భంగా రంగారెడ్డి జిల్లా చిలుకూరు ఫారెస్టు బ్లాక్ పరిధిలోని మంచిరేవుల ఫారెస్ట్ ట్రెక్ పార్కును సిఎం కెసిఆర్ ప్రారంభించి మొక్కలు నాటుతారని మంత్రి తెలిపారు. ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ 360 ఎకరాల విస్తీర్ణంలో ఈపార్కును అభివృద్ధి చేసిందన్నారు. అర్బన్ లంగ్ స్పేస్‌లో భాగంగా మాన సిక ఉల్లాసం, ఆహ్లాదక రమైన వాతావరణం అం దించేందుకు సరికొత్త థీమ్ తో అభివృద్ధి చేసి ఈ పా ర్కు గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్, గండిపేట, కోకాపేట, మంచిరేవుల పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగర అకాశహర్మాలను వీక్షించేలా ఏర్పాటు చేసిన వాచ్‌టవర్ ఈ పార్కులో అదనపు ఆకర్షణగా నిలువ నుం దన్నారు. ఈ పార్కులో గజీబో, వాకింగ్‌ట్రాక్, ట్రెక్కింగ్, రాక్ పేయింటింగ్ తదితర సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

# పాత్రికేయుడు ఎంఎఖాజాకు జాతీయ పురస్కారం

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇండియన్ న్యూస్ పేపర్సు అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఒక దిన పత్రికకు చెందిన ఎంఎ ఖాజాకు జాతీయ స్థాయి ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందించింది. నందిగామకు చెందిన ఎంఎఖాజా వార్త దినపత్రికలో పాత్రికేయుని జీవితాన్ని ప్రారం భిం చారు. వ్యక్తిగత కారణాలతో పాత్రికేయ వృత్తిగా దూరంగా ఉన్న ఖాజా ఇటీవల తిరిగి యాక్టివ్ అయ్యారు. గ్రామీణ విలేకరిగా మంచి గుర్తింపు పొందారు. ప్రస్తుతం విజయవాడ దిన పత్రికలో స్టాప్ రిపోర్ట ర్‌గా పనిచేసారు. గ్రామీణ జీవచిత్రంపై ఆయన బహు కథనాలు రాసి గుర్తింపు పోందారు, ఆయన ప్రతిభకు ఇండియన్ న్యూస్ పేపర్సు అసోసియేషన్ జాతీయ స్థాయిలో పాత్రికేయునిగా అవార్డును ప్రకటించింది. విజయవాడ కేశినేని భవనంలో ఎంపీ కేశినేని నాని ఖాజాను ఘనంగా సత్కరించారు. పలువురు సామాజిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఖాజాను సన్మానిస్తున్న ఎంపి కేశినేని నాని

# రాష్ట్రంలో తొలగించిన ప్రతి ఓటును పరిశీలించాలి

## మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్

**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో తొలగించిన ప్రతి ఓటును పరిశీలించాలని అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని, ఓటును తొలగించే ముందు ముగ్గురు సభ్యుల కమిటీ పరిశీలించాలని, అభ్యంతరం తెలిపిన ప్రతి ఓటును పరిశీలించాల్సిందేనని మాజీ ఎంఎల్‌సి, సెంట్రల్ టిడిపి సీనియర్ నాయకులు తొండెపు దశరథ జనార్ధన్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మీడియాకు ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదలచేస్తూ ఓటు తొలగించాలంటే ఓటరు అనుమతి తప్పనిసరి అని, ఓటరు సంతృప్తి చెందితేనే ఓటును తొలగించాలని, విచ్చల విడిగా ఓట్లు తొలగిస్తే అధికారులే బాధ్యులు అవుతారని హెచ్చరించారు. తహసీల్దార్లు కూడా కమిటీలో ఉన్నందున వారు కూడా బాధ్యులవుతారని, తప్పుడు సమాచారమిస్తే వాళ్ళపై కేసులు పెట్టాలని ఎన్నికల సంఘం నిర్దేశించిందని తెలిపారు. ఓటు ఎక్కడ ఉండాలనేది ఓటరు నిర్ణయించుకుంటారని, ఉరకొండ వ్యవహారంలో ఇద్దరి సస్పెన్షన్ ప్రారంభం మాత్రమేనని తదుపరి విచారణ ప్రారంభించాలని కూడా ఎన్నికల సంఘం ఆదేశించిందని వివరించారు.

# ముదిరాజ్‌లను మోసం చేసిన బిఆర్ఎస్

## టిక్కెట్లు ఇచ్చే పార్టీకే మద్దతిచ్చి గెలుపిస్తాం

### తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 24,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ముది రాజ్‌లను పథకం ప్రకారం అన్నివిధాల అనగదొక్కుతుతూ మోసం చేస్తుందని దీన్ని రాష్ట్రంలోని ముదిరాజ్ సమాజ మంతా గమనించాలని ఏపార్టీఅయితే ముదిరాజ్‌లకు సీట్లు ఇస్తుందో ఆపార్టీకి మద్దతిచ్చి గెలిపించుకుంటామని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పొల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమూవేశంలో జేఏసీ కన్వీనర్ జగన్మోమన్‌రావు వైస్ చైర్మన్ సుధాకర్ ముదిరాజ్‌లతో కలిసి మాట్లాడారు. ఇటీవల సిఎం కెసిఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో ముదిజ్‌లకు అవకాశం కల్పించకపోవడం యావత్ ముదిరాజ్ సమాజాన్ని విస్మయానికి గురి చేసిం దన్నారు. బిఆర్ఎస్‌లో కావాలనే ఉద్యమ సమయంలో ఉన్నవారిని పక్కకు పెట్టి పక్షపాత దోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ముదిరాజ్ లందరూ బిఆర్ఎస్‌పై ఆవేశంతోఉన్నారని సిఎం కెసిఆర్ పునరాలోచించి రాజేంద్ర నగర్, మల్కాజ్‌గిరి, జనగాం స్థానాలను ముదిరాజ్‌లకు కేటాయించాలన్నారు. ఒకవేళ ముదిరాజ్‌ల డిమాండ్లను పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అలాగే బిజెపి, కాంగ్రేస్, బిఎస్‌పి పార్టీలు ఆయా పార్టీల్లోని ముదిరాజ్‌లకు తమ జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో జేఏసీ ప్రతినిధులు శ్రీనివాస్, సదానంద్, నీరజ, నర్సింహ పాల్గొన్నారు.

# వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుపై సిఎంకు వర్ల రామయ్య ఫిర్యాదు

అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి: పల్నాడు జిల్లా వినుకొండలో దళితులకు చెందిన అసైన్డ్‌భూములను బలవంతంగా ఆక్రమించుకున్నారని, 175 ఎకరాల అసైన్డ్ భూములను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు.. వినుకొండలో బ్రాహ్మణపల్లిలో వత్సా ఫుడ్ పార్క్ నిర్మించేందుకు దళితుల భూములను ఆక్రమించుకున్నారని విమర్శించారు.. జరిగిన అన్యాయంపై పేదదళితులు పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు.. పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయంచేయకపోగా, ఎమ్మెల్యేకు సహకరించారని అన్నారు.. న్యాయం కోసం దళితులకు చివరకు గౌరవ హైకోర్టును ఆశ్రయించారని, అసైన్డ్ భూముల అక్రమణపై సమగ్ర విచారణ చేసిన మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని గౌరవ హైకోర్టు విచారణ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. కాగా మీ పార్టీ ఎమ్మెల్యే అయిన బొల్లా బ్రహ్మనాయుడు దళితుల భూములను ఆక్రమించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. బ్రహ్మనాయుడు ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం శిక్షర్హుడని, కావున బొల్లా బ్రహ్మనాయుడిపై వెంటనే క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేయండి..అని కోరారు. అణగారిన వర్గాల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.

# ఈ యేడాది కొత్తగా 17 బిసి గురుకుల డిగ్రీ కాలేజీలు

## వికారాబాద్ కాలేజీలో ఫైన్ ఆర్ట్స్, బిఎ (ఆనర్స్)

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది నుంచి కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను ప్రారంభిస్తున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. రాష్ట్రంలోని పేద వర్గాల వారికి ఉన్నత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 17 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలను ఈ విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి రానున్నాయని మల్లయ్య భట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన 17 కాలేజీల్లో వికారాబాద్‌లోని కాలేజీలో ఫైన్ ఆర్ట్స్ కోర్సును అందులో ఫిల్మ్ అండ్ మీడియా, యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్, ఫోటోగ్రఫీ అండ్ డిజిటల్ ఇమేజింగ్ కోరుసలతోపాటు బీఏ (హానర్స్)ను అందించనున్నట్టు చెప్పారు. సంగారెడ్డి కాలేజీలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సును ప్రారంభించనున్నట్టు తెలిపారు. మిగిలిన కాలేజీల్లో బీఎస్సీ, బీకామ్, బీఏ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు తాను ఎంచుకున్న కాఏలజీకి నేరుగా వెళ్లి డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు ఒక కాలేజీ ప్రకారం ఇప్పటి వరకు ఉన్న 16 కాలేజీలకు అదనంగా 17 కాలేజీలను రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు చొరవ తీసుకొని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

అలాగే కాలేజీలు ఏర్పాటులో కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశంకు ధన్యవాదాలు తెలిపారు. 33 కాలేజీల్లో రెండు కాలేజీలు సంగారెడ్డి, వికారాబాద్‌లోని కాలేజీల్లో కో-ఎడ్యుకేషన్ కాగా.. మహిళా కాలేజీలను గద్వాల, బాన్సువాడా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, మహబూబాద్, సూర్యాపేటలో ఏర్పాటు చేసినట్టు మల్లయ్య భట్టు తెలిపారు. అలాగే బాలుర కాలేజీలు నారాయణపేట, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, భువనగిరిలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# ఎన్నికల బరి నుంచి జానారెడ్డి నిష్క్రమణ

## వారసత్వ అవకాశం చిన్నకుమారుడికి

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజకీయ ఉద్దండుడు జానారెడ్డి ఎన్నికల బరి నుంచి నిష్క్రమించారు. 2023 సంవత్సరం చివరలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు జరుగుతున్నాయి. తెలంగాణ శాసనసభలో అడుగు పెట్టాలనే ఔత్సాహికుల నుంచి ఆగస్టు 18 నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. జానారెడ్డి దరఖాస్తు చేసుకోలేదు. నాగార్జున సాగర్ నుంచి పోటీచేయడానికి చిన్నకుమారుడు జైవీర్‌రెడ్డికి ఇచ్చినారు.

# బిజెపి శ్రేణులపై దాడులకు పాల్పడటం దారుణం



గురువారం బిజెపి రాష్ట్రష కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

## ● సర్కారు వైఫల్యాలు, మోసపూరిత పాలనపై పోరాటం చేస్తూనే ఉంటాం: మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్ఎస్ సర్కారు వైఫల్యాలపై, మోసపూరిత పాలనపై పోరాటం చేస్తున్న బిజెపి శ్రేణులపై దాడులకు, లాఠీచార్జిలకు పాల్పడుతూ అణచివేయాలని చూస్తుందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్దంగా నాయకులు, కార్యకర్తలు చేస్తున్న పోరాటాలను అణచివేయాలని చూడటం దుర్మాగర చర్యే అన్నారు. కార్యకర్తలు తలుచుకుంటే మీకంటే ఎక్కువ హింసాయుత రాజకీయాలు చేయగలరన్నారు. ప ఓలీసులు, బిఆర్ఎస్ నాయకులను, ఎమ్మెల్యేలకు ఉద్యోగులు కాదు, వారి బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలకు తొత్తులుగా వ్యవహరించబద్దని, లేకపోతే మిలియన్ మార్చ్ తరహాలో ప్రగతి భవన్ ముట్టడిస్తామన్నారు.

బిఆర్ఎస్ 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి సాహసోపేతమైన చర్యగా చెప్పుకుంటుందన్నారు. అయితే బిఆర్ఎస్ నేతలవి మేకపోతు గాంభీర్యమే అన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న ఎమ్మెల్యేలకే మళ్లీ టికెట్ కేటాయించడం వెనుక ఉద్దేశ్యం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా రాజకీయ వెట్టిచాకిరికి అలవాటుపడి ఉన్నారు. వారంతా ముఖ్యమంత్రి కోసం పడిగాపులు కాయడానికి అలవాటు పడ్డారన్నారు. బాధరను కూడా ఆనందించే జబ్బు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆనకొండలా అవినీతి సొమ్ముతో ఒక్కో చిన్న రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే అంతా సంపాదించారన్నారు. వారిని తొలగిస్తే కొత్త అభ్యర్థిని ఓడిస్తారని కెసిఆర్‌కు భయం పట్టుకుందన్నారు.

ప్రపంచంలోనే నెంబర్ 1 బినామీ పొలిటీషన్ కెసిఆర్ అన్నారు. లక్షకోట్ల ధనమున్న ఆయనే ఓటమి భయంతోనే రెండు చోట్ల పోటీకి దిగుతున్నారన్నారు. బిసి వ్యతిరేకి కెసిఆర్ అని, బిసి అభ్యర్థులకు టికెట్లు కేటాయించకుండా దుర్మార్గ వైఖరితో వ్యవహరిస్తున్నా దన్నారు. తెలంగాణలో కోటి 60లక్షల మేర ఓటర్లు ఉన్న బిసి సామాజిక వర్గం ఆలోచించుకోవాలి. బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలి. తొలి బిసి ప్రధానిని చేసింది బిజెపి పార్టీనే 29 కేంద్రమంత్రులను చేసింది బిజెపినే అన్నారు. బిసిలకు న్యాయం చేసేది నరేంద్రమోడి ప్రభుత్వమే రూ.13వేల కోట్ల రూపాయలతో విశ్వకర్మ యోజనను ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసిలకు స్వర్ణయుగం వస్తుందన్నారు.

# మంత్రి నాగార్జునపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఆనంద్‌బాబు ఫిర్యాదు

**అమరావతి, ఆగస్టు 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మంత్రి మేరుగ నాగార్జున ఈనెల 23న ఎమ్డీఓ కార్యా లయంలో నిబంధనలకు విరుద్ధంగా పార్టీ సమావేశం ఏర్పాటుచేశారని, సమావేశంలో వైకాపా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ 4వేల ఫామ్7 అప్లికేషన్స్ పెట్టి ప్రత్యర్థుల ఓట్లను తొలగించాలని చెప్పారని, మాజీ మంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు.. ఇంటింటి ఓట్ల సర్వే సమ యంలో ఇళ్లలో లేని వారి ఓట్లు తొలగించాలని సైతం చెప్పా రన్నారు.. వైకాపా కార్య కర్తలను రెచ్చగొట్టి ప్రత్యర్థుల ఓట్లు తొలగించాలని చూడటం దుర్మార్గం అని పేర్కొన్నారు. ఇది ఎన్నికల సంఘం ఆదేశాలకు, నిబంధనలకు పూర్తి విరుద్ధం అని పేర్కొన్నారు. ఓటర్ల అర్హతలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నియమ నిబం ధనలు చాలా స్పష్టంగా ఉన్నా యన్నారు.

ప్రభుత్వ కార్యా లయాన్ని పార్టీ సమావేశానికి వాడుకుని ఓట్లు తొలగించాలని కార్యకర్తలను రెచ్చగొట్టటం చట్ట విరుద్ధంగా ఉందని,

దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# 'భగవంత్ కేసరి' మ్యూజికల్ ప్రమోషన్స్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెసఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషనర్‌లో ఎదురుచూస్తున్న చిత్రం భగవంత్ కేసరి.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం అయ్యాయి. సాహుగారపాటి, హరీష్‌పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌సింగిల్ గణేష్ సాంగ్ సెప్టెంబర్ 1న విడుదల కానుంది.. పోస్టర్‌లో మునుపెన్నడూచూడని విధంగా డ్రమ్స్ కొడుతూ బాలకృష్ణ కన్పించారు.. బాలకృష్ణ తెలంగాణ యాసలో డైలాగులు చెబుతూ అలరించారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలక పాత్రలో కన్పించనుంది.. దసరా కానుగా ఈచిత్రం అక్టోబర్ 19న విడుదల కానుంది.

# జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్




69వ జాతీయ చలనచిత్ర అవార్డుల విజేతలను గురువారం రాత్రి న్యూఢిల్లీ లోని నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రకటించారు. క్యాలెండర్ ఇయర్ 2021లో అన్ని భాషల్లో నిర్మించిన ఉత్తమ భారతీయ చిత్రాల కు అవార్డులను ప్రకటించారు. 1 జనవరి 2021 నుంచి 30 డిసెంబర్ 2021 మధ్య సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికెట్ (సిబి ఎస్‌సి) ద్వారా ధృవీకరించబడిన ఫీచర్, నాన్‌ఫీచర్ కేటగిరి సినిమాలు అవార్డులను అర్హమైనవి. 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల పూర్తి విజేతల జాబితాలో ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటీమణు లుగా ఆలియా-కృతి అవార్డులను గెలుచుకున్నారు. ఆర్.మాధవన్ దర్శకత్వం వహించి నటించిన రాకేట్రీ చిత్రం ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డును గెల్చుకుంది.

## వివిధ విభాగాల్లో విజేతలు

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: రాకేట్రీ, ఉత్తమ దర్శకుడు : నిఖిల్ మహాజన్, గోదావరి, సంపూర్ణ వినోదాన్ని అందించే ఉత్తమ ప్రజాదారణ పొందిన చిత్రం: ఆర్‌ఆర్‌ఆర్, నేషనల్ ఇంటిగ్రేషన్: ది కాశ్మీర్ ఫైల్స్‌కు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నర్గీస్‌దత్ అవార్డు, ఉత్తమ నటుడు: అల్లు అర్జున్ (పుష్ప), ఉత్తమ నటి: ఆలియాభట్, గంగూబాయ్ కతియావాడి మరియు కృతిసనన్ (మిమీ), ఉత్తమ సహాయనటుడు: పంకజ్ త్రిపాఠి, మిమీ, ఉత్తమ సహాయ నటి: పల్లవి జోషి (ది కాశ్మీర్ ఫైల్స్). ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టు భవిన్ రాబారి, (ఛెలో షో), ఉత్తమ తొలి దర్శకుడిగా ఇందిరాగాంధీ అవార్డు: మెప్పడియాన్ (విష్ణుమోహన్), ఉత్తమ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ (పుష్ప), ఉత్తమ సంగీత దర్శకత్వం (నేపథ్య సంగీతం): ఎంఎం కీరవాణి (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ నేపథ్య గాయకుడు: కాలభైరవ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ నేపథ్య గాయని: శ్రేయా ఘోషల్( ఇరవిన్ నిజల్), బెస్ట్ లిరిక్స్: చంద్రబోస్, కొండపొలం దమ్ డాండాం, ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్‌రక్షిత్ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్: శ్రీనివాస్ మోహన్ (ఆర్‌ఆర్‌ఆర్), ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ: ఆర్‌ఆర్‌ఆర్, ఉత్తమ తెలుగు చిత్రం: ఉప్పెనతోపాటు పలువిభాగాల్లో వివిధ భాషలకు చెందిన చిత్రాలు ఎంపికయ్యాయి. కాగా కోవిడ్-19 కారణంగా అవార్డుల వేడుకలు రెండేళ్లుగా ఆలస్యం అయ్యాయి. 2022 లో 68 జాతీయ అవార్డులు, క్యాలెండర్ ఇయర్ 2020లో విడుదలైన ఉత్తమ భారతీయ చిత్రాలను సత్కరించారు. తమిళ చిత్రం సూరరై పొట్రు ఉత్తమ చిత్రంగా అత్యున్నత బహుమతిని గెల్చుకుంది. అందరూ ఎదురుచూసిన ఉత్తమ నటుడు అవార్డును పుష్ప మూవీలో నటించిన అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు.. దీంతో ఆయనపై ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరూ కూడ సోషల్‌మీడియా మాధ్యమాల ద్వారా ప్రశంసలు కురిపిస్తున్నారు. దర్శకదీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ సెన్సేషనల్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్.. గత ఏడాది రిలీజై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం అందుకోవటంతోపాటు నాటు నాటు సాంగ్‌తో ఏకంగా ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈమూవీ తాజాగా 69వ జాతీయ అవార్డుల్లో భాగంగా మొత్తం 6 కేటగిరీల్లో అవార్డులను సొంతం చేసుకుంది.



**ఉత్తమ జాతీయ నటీమణులుగా ఆలియాభట్-కృతిసనోన్ ఎంపిక**

**6 అవార్డులు సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్:**



# మా 'పుష్ప'కు జాతీయ అవార్డు గర్వంగా ఉంది

### -మైత్రీమూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్



అల్లు అర్జున్‌గారికి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు రావటం ఆనం దంగా ఉందని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవి శంకర్ సంతోషం వ్యక్తంచేశారు.. 69 ఏళ్లలో తొలిసారి ఒక తెలుగు హీరోకి జాతీయ అవార్డు రావటం, అందులోనూ మేం నిర్మించిన పుష్పచిత్రంతో ఈ అవార్డు రావటం చాలా గర్వంగా ఉంద న్నారు. ఇదొక చరిత్రగా నిలిచి పోతుందన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి పుష్ప దిరైజ్, ఉప్పెన చిత్రాలు 2021 సంవత్సరానికి మూడు జాతీయ అవార్డులను కైవసం చేసుకుంది.. పుష్పలో నటనకు గానూ జాతీయ ఉత్తమ నటుడు అవార్డును ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ సొంతం చేసుకున్నారు. జాతీయ అవార్డు అందుకున్న తొలి తెలుగు నటుడిగా ఆయన చరిత్ర సృష్టించారు. అలాగే పుష్ప చిత్రానికి సంగీతం అందించిన దేవిశ్రీ ప్రసాద్ ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డు గెలుచుకున్నారు. అలాగే జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఉప్పెన చిత్రం అవార్డును కైవసం చేసుకుంది.

# సోనూసూద్ ప్రోత్సాహంతో పైలట్ అయ్యాడు..



సోనూసూద్ తన దాతృత్వంతో, సేవాగుణంతో నిజజీవితంలో హీరోగా పేరు తెచ్చుకున్నారు. ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారు. కాగా పైలట్ కావాలనుకున్న ఒక సామాన్యుడి కలను సాకారం చేశారాయన.. ఆ వ్యక్తి పైలెట్‌గా ఏవియేషన్‌న అకాడమీలో గ్రౌండ్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేస్తున్నారు. సోనూ సూద్ నాకు సహాయం చేశారు.. ఆయ స్ఫూర్తితోనే ఆయన ఫౌండేషన్‌కు అభ్యర్థించిన వెంటనే నేను ఆర్థికసాయం పొందాను.. అని అతను వివరించాడు.. అతన్ని ఒక పైలెట్‌ను చేసింది.

# 'స్కంద' ప్రీరిలీజ్ థండర్ డేట్

బోయపాటి శ్రీను మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను మెప్పించటంలో దిట్ట.. ఇపుడు స్కంద కోసం ఎనర్జిటిక్, మాస్ ఉస్తాద్ రామ్ పోతినేనితో చేతులు కలిపారు. స్కంద మూవీ కోసం అన్‌బిలీవబుల్‌గా మాసన ట్రాన్స్‌ఫర్మేషన్ అయ్యారు. రాపో డిఫరెంట్ షేడ్స్‌లో కన్పిస్తు న్నారు. పోస్టర్స్‌లో అల్ట్రా మాస్‌తో పాటు క్లాసన లుక్స్‌లోనూ అదరగొట్టారు. ఈసినిమా ప్రీరిలీజ్ థండర్ ఆగస్టు 26న విడుదల కానుంది.. పోస్టర్‌లో రామ్, శ్రీలీల బ్యూటిఫుల్



కెమిస్ట్రీ పంచుకున్నారు. రామ్ పంచెకట్టులో కన్పించారు, శ్రీలీల హాఫ్‌శారీలో హోమ్లీగా ఉంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తోశ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్ సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న విడుదల కాబోతోంది.







# మళ్లీ ఇంట్రడ్యూస్ అవుతున్నా:

కార్తికేయ గుమ్మకొండ, నేహాశెట్టి జంటగా నటించిన చిత్రం బెదరులంక 2012.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సి.యువరాజ్ సమర్పణలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శుక్రవారం ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో కార్తికేయ మాట్లాడుతూ, ఈచిత్రంలో మరోసారి ఇంట్రడ్యూస్ అవుతున్నానని అన్నారు. ఈ కథను ఆడియెన్స్ వందశాతం ఎంజాయ్ చేస్తారని,




ఆలోచిస్తారని అన్పించింది.. జీవితంపై క్లాక్స్‌కు ఉన్న క్లారిటీ సినిమాలో కన్పిస్తుందన్నారు. ప్రతిసినిమాకు కష్టపడుతున్నానని, ఈసినిమాకు రిలాక్స్ కావచ్చని అన్నారు. నిజాయితీగా ఓ కొత్త సినిమా తీశామనానరు. దీన్ని ప్రేక్షకులు సపోర్ట్‌చేస్తే ఇలాంటి ప్రయోగాలు చేయటానికి మరింత ఉత్సాహం వస్తుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు క్లాక్స్, బింబిసార దర్శకుడు వశిష్ట మల్లిడి, హీరోయిన్ నేహాశెట్టి, చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని, కలర్‌ఫొటో దర్శకుడు సందీప్‌రాజ్, బేబీ దర్శకుడు సాయి రాజేష్, కార్తీక్ దండు, ఎల్బీ శ్రీరామ్, నటుడు అజయ్ ఘోష్ తదితరులు మాట్లాడారు.

# 'చీటర్' ఫస్ట్‌లుక్ రిలీజ్



యస్ ఆర్‌ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి నిర్మాతగా, బర్ల నారాయణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చీటర్.. ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ 22న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన ఆవిష్కరించారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. దర్శకుడు నారాయణ మాట్లాడుతూ, యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందించినట్టు తెలిపారు. నిర్మాత శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మేం అనుకున్నట్టు సినిమా వచ్చిందన్నారు. మా డైరెక్టర్ అనుకున్నదానికంటే బాగా కష్టపడి పనిచేశారన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. సెప్టెంబర్ 22న థియేటర్లలో ఈచిత్రం విడుదల కానుందని అన్నారు. రేఖా నిరోషా, చంద్రకాంత్ దత్త, నరేందర్ నటించారని తెలిపారు.

# సైకలాజికల్ థ్రిల్లర్ 'స్పార్క్ లైఫ్'



యంగ్ హీరో విక్రాంత్ హీరోగా నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ స్పార్క్ లైఫ్... మెహరీన్ ఫిర్జాదా, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. విక్రాంత్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఆయనే డైరెక్ట్ చేయటం విశేషం.. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈసినిమాకు హృదయం ఫేమ్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. మలయాళ విలక్షణ నటుడు సోమ సుందరం విలన్‌గా నటించారు. షూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ భారీ పాన్ ఇండియా మూవీని వరల్డ్ వైడ్‌గా నవంబర్ 17న రిలీజ్ చేయనున్నారు. నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ తదితరులు నటిస్తున్నారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈసినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఇస్రో యువ శాస్త్రవేత్త బొల్లు మానస ఘనత

ప్రపంచదేదశాల ముందు భారతదేశాన్ని గర్వపడేలా చేసిన ఇస్రో చంద్రయాన్-3 ప్రాజెక్టులో మన యువ శాస్త్రవేత్త బొల్లు మానస భాగస్వామిగా ఉన్నారు. విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా జాబిల్లిపై దిగేలా ఇస్రో రూపొందించిన సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ కీలక శాస్త్రవేత్తల బృందంలో ఆమె ఒకరు. నాలుగేళ్లుగా శాస్త్రవేత్తలు చేసిన శ్రమ ఫలించి చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండర్‌ను విజయవంతంగా దించిన తొలి



దేశంగా ప్రపంచ పటంలో భారత్‌ను నిలిపి జాతి యావత్తూ గర్వ పడేలా చేయడం లో భాగ స్వామి అయి మహిళా శక్తి చాటారు. తెలుగు వారికి, ప్రతిభావంతు లైన యువతకు గర్వ కారణమయ్యారు.

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో....**
అమృతలూరుకు చెందిన బొల్లు మానస కేరళలోని తిరువనంతపురం ఐఎస్‌టి కళాశాలలో ఏవియానిక్స్ చదివారు. ఉద్యోగరీత్యా తల్లిదండ్రులు వనజకుమారి, అనిల్‌కుమార్ గుంటూరులో స్థిరపడ్డారు. అమ్మానాన్నల ప్రోత్సాహంతో శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేయాలని పట్టుదలతో కష్టపడి చదివారు. 2014లో కోర్సు పూర్తయిన వెంటనే బెంగళూరు ఇస్రో శాటిలైట్ కేంద్రంలో శాస్త్రవేత్తగా ఉద్యోగంలో చేరారు. చంద్రయాన్-2 ప్రాజెక్టు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ విభాగంలోనూ ఈమె శాస్త్రవేత్తగా సేవలందించారు. 2019లో ల్యాండర్ చంద్రుడిపై దిగే సమయంలో అదుపు తప్పి కూలిపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. భర్త పవన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా బెంగళూరులో పనిచేస్తున్నారు.

**నాలుగేళ్ల శ్రమ...** ఎట్టి పరిస్థితుల్లోనూ చంద్రయాన్-3 ప్రాజెక్టును విజయవంతం చేసి దేశం, ఇస్రో ప్రతిష్ట పెంచాలని కలలు కన్నారు. నాలుగేళ్లు రాత్రింబవళ్లు శ్రమించారు. చంద్రయాన్-2లో జరిగిన తప్పులు గుర్తించి మళ్లీ పునరావృతం కాకుండా వందల సంఖ్యలో సిమ్యులేషన్స్ చేశారు. ఈసారి నూరుశాతం చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ కాలుమోపేలా సాఫ్ట్‌వేర్ రూపొందించి విజయవంతంగా పరీక్షలు చేశారు. బెంగళూరు ఇస్రో శాటిలైట్ కేంద్రం నుంచి చంద్రాయన్-3 విక్రమ్ ల్యాండర్ జాబిల్లిపై అడుగుపెట్టే సమయంలో శాస్త్రవేత్తల బృందంతో కలిసి పర్యవేక్షిస్తూ తీవ్ర ఉద్విగ్నతకు గురయ్యారు. చంద్రుడిపై ల్యాండర్ విజయవంతంగా దిగగానే సంతోషంతో చప్పట్లు కొట్టారు. నాలుగేళ్ల కష్టం ఫలించినందుకు అనందభాష్పాలు రాల్చారు.

**మానవ సహిత యాత్రకు దోహదం ....**
చంద్రయాన్-3 విజయం ఇస్రో శాస్త్రవేత్తల ఉమ్మడి కృషి వల్లే సాధ్యమైంది. ప్రధాని నరేంద్రమోడీ, దేశ ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. ఈ విజయం చంద్రుడిపై మానవ సహిత యాత్రకు దోహదం చేస్తుంది. భవిషత్తులో అంగారకుడు. ఇతర గ్రహాలపైకి ఇస్రో పంపే మానవ రహిత ల్యాండర్లు, రోవర్లు అడుగు పెట్టడానికి సరికొత్త ఉత్సాహం, ప్రేరణ అందిస్తుంది. సూర్యుడిపైకి త్వరలో ప్రయోగిస్తున్న ఆదిత్య-ఎల్1 విజయవంతం కావడానికి సహచర శాస్త్రవేత్తలతో కలిసి శ్రమిస్తున్నా. అమ్మానాన్నలు, భర్తతో పాటు అత్తమామలు అరుణ, వక్తవత్సలరావు వెన్నుతట్టి ప్రోత్సహించారు. వారి వల్లే ఒత్తిడి తట్టుకుని కష్టపడి పనిచేయగలిగా. ఇంత వరకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై ఏ దేశం ల్యాండర్ దిగలేదు. చంద్రయాన్-3 ద్వారా ప్రపంచంలో ఆ ఘనత సాధించిన తొలి దేశంగా భారత్ నిలిచి 140 కోట్ల మంది ప్రజలకు గర్వకారణంగా నిలవడంలో నా పాత్ర ఉన్నందుకు చెప్పలేనంత ఆనందంగా ఉంది. ❑



## పచ్చిగానే తినేయండి !

డ్రైఫ్రూట్స్ బాదం, కాజూ, కిస్‌మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను నూనె/నెయ్యిలో లేదా పాన్‌లో మామూలుగా కూడా వేయించకూడదు. ఇలా చేస్తే వాటిలోని కెలోరీలు రెట్టింపవుతాయి. ఊబకాయం వస్తుంది. అందువల్ల వాటిని మామూలుగానే తినాలి. రోజూ వీటిని ఓ గుప్పెడు నానబెట్టి తీసుకోవడం వల్ల మహిళలు బలంగా మారతారు.

**ఎర్ర క్యాప్సికం ..** ఎర్ర క్యాప్సికాన్ని వండకుండా, వేయించకుండా తింటేనే మేలంటున్నారు నిపుణులు. విటమిన్-సి మెండుగా ఉండే ఈ కూరగాయను వేడిచేస్తే పోషకాలన్నీ పోతాయి. కాబట్టి పచ్చిగా, సలాడ్లలో కలిపి తీసుకుంటే సరి. ❑

# వరలక్ష్మీ వ్రత వైభవము

**లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం**
**దాసీ భూత సమస్త దేవ వనితాం లోకైక దీపాంకురాం**
**శ్రీమన్మంద కటాక్ష లబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం**
**త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసీజాం వందే ముకుంద ప్రియాం !!**


దివ్య తేజోవంతమైన కాంతి కిరణాలతో భూమిని పరిపాలిస్తున్న శ్రీమావిష్ణువు యొక్క అర్ధాంగి అవనిపై అడుగుడుగునా దర్శనమిచ్చే ఆమె మరోరూపం మన చలామణిలో నిత్య మన అవసరాలు తీర్చుకుంటున్న ధనం. ఆ ధనలక్ష్మిని ప్రత్యేక విధానంలో సేవించుకునే పర్వదినం శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం. శ్రావణ మాసం పూర్తి విష్ణు సంబంధ మాసం. కలియుగంలో వెలసిన తిరుమలేశుని జన్మ నక్షత్రమైన శ్రణం అనుసరించి వచ్చిన మాసం శ్రావణమాసం. ఈ మాసంలోనే ద్వారకానాథుని జన్మతిథి మొదలగు ప్రత్యేక విశేషాంశాలు కలిసిన మాసం మరియు సాక్షాత్తు లక్ష్మీదేవికి ప్రీతికరమైన మాసం. గౌరీ సంబంధ వ్రతములు చేపట్టి నిత్య సుమంగళిగా జీవితాన్ని ప్రసాదించమని ఆ పార్వతీదేవిని అభ్యర్థించే ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చు శుక్రవారం సముద్రరాజు కుమార్తె, శ్రీరంగుని అర్ధాంగిగా విష్ణువు మనసులో ప్రతిష్ఠింపబడిన లక్ష్మీదేవిని వరలక్ష్మిగా సమస్త దేవతలు, మానవులు కొలుచుకుందురు. ఈ వ్రతమును సంకల్పించుకునేవారు ముందురోజు ఇల్లూ,



వాకిలీ శుభ్రం చేసుకొని, గడపలకు పసుపు కుంకుమలు అద్ది, గుమ్మానికి మామిడితోరణాలు కట్టి సిద్ధం చేసుకోవాలి. సూర్యోదయానికి ముందే మహాలక్ష్మీ ప్రతీ ఇంటికి తిరుగుతూ ఏ ఇంటి ముంగిట అలికి, ముగ్గులతో అలంకరించి వుంటుందో, ఆ ఇంటిలోనికి ప్రవేశిస్తుందని విష్ణుపురాణంలో చెప్పినట్లు తెలుస్తోంది. అంతులేని ఐశ్వర్యానికి, సిరి సంపదలకు, పుత్రపౌత్రాభివృద్ధికి, కీర్తి ప్రతిష్టలకు, విద్యావ్యాపారాభివృద్ధికి తోట్పాటు నందించే మహత్తర వ్రతము వరలక్ష్మీ వ్రతము.

**సర్వార్థ సాధనకరీ ధానుర్ధారణీ కామలా**
**కరుణాధార సంభూతా కమలాక్ష శశిప్రియా !!**

భూలోకంలో ప్రతీ హైందవ స్త్రీ తప్పక ఆచరించదగిన, అమ్మ ఆశీస్సులు అందుకొను అవకాశం కలిగినది. శ్రావణ శుక్రవారము వ్రతము. అయితే విధివిధానాలు పాటిస్తూ ఈ శ్రావణమాస శుక్రవారాలు మహాలక్ష్మిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ ప్రత్యేకించి పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారము జరుపుకునే వరలక్ష్మీ వ్రతము అత్యంత ఫలదాయకమైనది. ఈ వ్రతమును ఆచరించు స్త్రీలు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి తలకు నువ్వులనూనె రాసుకొని ముఖమునకు, కాళ్లకు, మంగళసూత్రములకు పసుపు రాసుకొని స్నానాదికాలు ముగించుకొని, పరిశుభ్రమైన వస్త్రము ధరించి పూజ ప్రారంభం



చేయాలి. ఈ పూజ చేయు మహిళలు వ్రతము పూర్తియగువరకు నిరాహారముగా నుండి పూజ జరుపవలెను. చక్కటి కలశను ఏర్పాటు చేసుకోవలెను. ఒక కొబ్బరి కాయను ఎంచుకొని, పసుపురాసి, కుంకుమతో అలంకరించి రాగి, వెండి, ఇత్తడి, బంగారంతో చేసిన ఏదో ఒక పాత్రను తీసుకుని పవిత్రమైన నీటితోకాని, బియ్యంతో కాని నింపి, దానికి సిద్ధం చేసుకున్న కొబ్బరికాయను అమర్చి, ఆ కొబ్బరిపై క్రొత్త వస్త్రం చుట్టవలెను. కలశమునకు చీర కట్టి అలవాటు ఉన్నట్లయితే, కొంచెం పెద్ద కలశం తీసుకుని, దానిని అలంకరించుకోవచ్చును. మనం గుర్తుంచుకోవలసిన భక్తి ప్రధానము పూజకు సిద్ధం చేసుకొన్న స్థలంలో వరలక్ష్మిని నిలిపి,యధావిధిని, ఆ రోజువున్న మంచి సమయంలో పూజ చేయాలి.

**లక్ష్మీ స్తుష్టిర్మ హాధీరా శాంతిరాపూరణేనవా**
**అనుగ్రహా శక్తిరాద్యా జగజ్జేష్టా జగద్విది !!**

శక్తిని అనుసరించి అష్టోత్తరంతో కాని, సహస్రంతో గాని పూజ చేసుకొనవచ్చును. షోషపూజ మాత్రం విధిపూర్వకంగా చేయాలి. లభ్యతను అనుసరించి తొమ్మిది రంగుల పువ్వులు, నవధాన్యాలు ఉపయోగించటం శ్రేష్టము. పూజలో నవతోరం గ్రంధి పూజ చేయాలి. ఇందులో 9 ముడులు ప్రధానము. ఏదైనా ఒక రకం పువ్వులను ఉపయోగించ వచ్చును లేదా తొమ్మిది రకములు పుష్పము =లతో చేసుకొనవచ్చును. తోరగ్రంధికి ప్రత్యేక మంత్రముతో అర్చించి ధరించవలెను. వ్రతఫలము సంపూర్ణముగా లభించుటకు, ఆ వరలక్ష్మి అనుగ్రహం సిద్ధించుటకు మూడు తోరములను తయారుచేసుకొని, సాక్షాత్తు అమ్మవారిగా భావించే పుణ్యస్త్రీకి ఒకటి, వరలక్ష్మికి ఒకటి, తాను ఒకటి ధరించవలెను.

**అసంతా వైష్ణవీవ్యక్తా విశ్వానందా వికాసినీ!**
**శక్తిర్విభిన్న సర్వార్తి సముద్ర పరితోషిణి**

తోరం ధరించేటప్పుడు పరించవలసిన మంత్రము బధ్నామి దక్షిణ హస్తే నవ సూత్రం శుభప్రదం పుత్రపౌత్రాభివృద్ధించ దేహిమే రమే పూజకు సిద్ధం చేసిన స్థలంలో తమలపాకులోగాని, వెండి పళ్లెంలోగాని, రాగి పళ్లెంలోగాని పసుపు గణపతిని పెట్టి, పూజ ప్రారంభించాలి. 'శుక్లాంభరం ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే' అని ఆదిదేవుని ప్రార్థించి, అనంతరం మహాలక్ష్మిని వ్రతనియమాను సారంగా పూజించి, నైవేద్య, చందన తాంబూలాది సత్కార్య నిధులను చేయవలెను. మనకు అందుబాటులోవున్న నైవేద్యాన్ని భక్తితో సమర్పించవచ్చును ఫలములు, పాయసము, పాలు తేనె మొదలైనవి సమర్పించవచ్చును. అలాగే పూజావిధిలో వస్త్రం సమర్పించేటప్పుటు పట్టు వస్త్రాన్నే సమర్పించనవసరం లేదు. అందుబాటులోని కొత్త వస్త్రం ఏదైనా సమర్పించవచ్చును. ఆభరణ సమర్పణ



విషయంలో కూడా స్వర్ణాభరణముల అవసరం లేదు. వాటి స్థానంలో మంచి పుష్పాలు సమర్పించవచ్చును. విధి విధానం ప్రకారం, భక్తితో, వరలక్ష్మిని పూజించినట్లుయితే, సంపదలు, సౌభాగ్యము సిద్ధిస్తాయి. పూజానంతరము సూతపౌరాణికుడు, శౌనకాది మహర్షులద్వారా పరమేశ్వరుడు పార్వతీదేవికి చెప్పిన దారుమతిదేవి కథను




చదువవలెను. కథను చదివేటప్పుడు అక్షతలు చేతిలో నుంచుకొనవలెను. తరువాత అక్షతలు అమ్మవారి పాదాలవద్ద నుంచి వాటిని శిరస్సుపై ధరించ వలెను. ఆ వరలక్ష్మీదేవికి నవవిధ ప్రదక్షణలు చేసినట్లయితే, ఒక్కొక్క ప్రదక్షిణకు ఒక్కొక్క ఫలితము సంప్రాప్తిస్తుంది. మహాలక్ష్మి అనుగ్రహం కోసం ముత్తయిదువులకు వాయనం ఇవ్వవలెను. ఈ క్రింది శ్లోకం చదువుతూ చేస్తే మంచిది.

**వాయన విధి ఏవం సంపూజ్య కల్యాణీం వరలక్ష్మీ స్వశక్తత దాతవ్యం ద్వాదశాపూపం వాయనం పి ద్విజాతయే !!**

**వాయనదాన మంత్రము:** ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతిచ, ఇందిరాతారకోభాభ్యమిందిరాయే నమో నమ: ఈ వాయనంలో పరావర్తనము చెందిన అనగా నానబెట్టిన శనగలు, రెండు పళ్ళు, అరటి పళ్ళు లేక నారికేళం, 5 తమలపాకులు, 2 వక్కలు, పదకొండు రూపాయల దక్షిణ, 5 లవంగాలు, 5 ఏలకులు, గాజులు, కాటుక, పసుపు, కుంకమలు, కలిగినచో చీర లేక జాకెట్లు, సిద్ధం చేసిన తొరంగ్రంది, పుష్పములు వాయనముగా దానమిచ్చి, వారినుంచి అమ్మవారి తరపు ఆశీర్వచనం పొందవలెను. అనంతా వైష్ణవీ వ్యక్తా విశ్వానందా వికాసినీ శక్తిర్విభిన్న సర్వార్తి సముద్రపరితోషిణీ సర్వం సన్మాంగళాని భవస్తు. సర్వం వరలక్ష్మీ దేవతార్పణమస్తు.

డా. దేవులపల్లి పద్మజ









## అమ్మవారి అలంకరణ కోసం

వరలక్ష్మీ వ్రతానికి అమ్మవారి రూపాన్ని సిద్ధం చేసుకోవడం చాలామందికి అలవాటు. చేతులు, పాదాలకు కర్ర, అట్టముక్కల్ని ఉపయోగించడం. కొన్ని నగల్ని స్వయంగా సిద్ధం చేయడం లాంటివి చేస్తుంటాం. కానీ ఎంత శ్రమ! దీన్నే సులభం చేస్తామంటున్నారు తయారీదారులు. చేతులు, పాదాల నుంచి సెమీ రూపాలు, నగలు అన్నింటినీ సెట్లుగా అమ్ముతున్నారు. మీకు అనువైనవేవో ఎంచుకోండి.









## పూర్ణం సమర్పయామి

శ్రావణమాసంలో పూజలు, పిండివంటలు, బంధుమిత్రుల సందడితో ఇల్లంతా కోలాహలంగా ఉంటుంది కదూ! అందులోనూ ఈసారి శుక్రవారం వరలక్ష్మీ వ్రతం. అమ్మవారికి పాయాసం, పులిహోర, గారెల్లాంటి నైవేద్యంతోపాటు కొంచెం ప్రత్యేకంగా ఈ వివిధ రకాల పూర్ణాల్లో మీకు నచ్చినవి ప్రయత్నించండి. దేవీ అనుగ్రహం పొందండి.

### అలసందల పూర్ణం :

**కావలసినవి :** మినపగుండ్లు , అలసందలు, బెల్లం- 1 కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, పచ్చి కొబ్బరి తురుము-పావు కప్పు, యాలకుల పొడి-చిటికెడు, ఉప్పు-తగినంత, నూనె.

**తయారి :** బియ్యం, మినపగుండ్లు నాలుగు గంటలపాటు నానబెట్టి రుబ్బాలి. ఉప్పువేసికలిపి మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. అలసందలు కూడా నాలుగు గంటలు నానబెట్టి 2 కప్పుల నీళ్లు పోసి కుక్కర్‌లో నాలుగు విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. నీళ్లుంటే తీసేసి బెల్లం తురుము వేసిగ్రైండ్ చేయాలి. అడుగు భాగం మందంగా ఉన్న గిన్నెలో నెయ్యివేసి బెల్లం, అలసందల మిశ్రమాన్ని చిన్నమంట మీద ఉండ కట్టకుండా ఉడికించాలి. నాలుగు నిమిషాల రత్వాత పచ్చికొబ్బరి తురుము, యాలకుల పొడి, వేసి గట్టిపడిన తర్వాత దించాలి. చల్లారాక చిన్న ఉండలు గా చేసి పిండిలో ముంచి, మంచి రంగు వచ్చేవరకు వేయించుకోవాలి.



### పెసర పప్పు పూర్ణం..

**కావలసినవి :** పెసరపప్పు, బెల్లం, పచ్చి కొబ్బరి తురుము, మినప గుండ్లు-ఒక కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, ఉప్పు-చిటికెడు, యాలకుల పొడి-కొద్దిగా, నెయ్యి - చెంచా, నూనె.

**తయారీ :** ముందుగా బియ్యం, మినపగుండ్లు నాలుగు గంటలు నానబెట్టి ఉప్పు వేసి రుబ్బి పెట్టుకోవాలి. నానబెట్టిన పెసర పప్పును కొద్దగా బరకగా రుబ్బుకోవాలి. ఈ పిండిని ఇడ్లీల్లా వేసి ఆవిరి మీద ఉడికించాలి. కుక్కర్ చల్లారాక ఇడ్లీలు తీసి మెదపాలి. బెల్లంలో కప్పు నీరు పోసి తీగ పాకం పట్టుకోవాలి. మెత్తగా చేసుకున్న పెసర ఇడ్లీపిండిని పాకంలో వేస్తూ ఉండలు లేకుండా కలపాలి. కొబ్బరి తురుము, యాలకుల పొడి, నెయ్యి కూడా వేసి పూర్ణంపిండి గట్టిపడిన తర్వాత దించాలి. ఈ మిశ్రాన్ని చిన్న ఉండలుగా చేసి, పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

### శనగపప్పు పూర్ణం

**కావసలినవి :** శనగపప్పు, మినపగుండ్లు, బెల్లం- కప్పు చొప్పున, బియ్యం-ఒకటింబావు కప్పు, ఉప్పు, తగినంత, నెయ్యి-చెంచా, యాలకులపొడి-చిటికెడు, నూనె-వేగడానికి సరిపడా.

**తయారీ :** మినపగుండ్లు, బియ్యం, శనగపప్పులను విడివిడిగా నానబెట్టాలి. 4 గంటలతర్వాత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసి 2 గంటలు పక్కన ఉంచాలి. శనగపప్పును కుక్కర్‌లో 4 విజల్స్ వచ్చేవరకు ఉడికించి, నీరు వడకట్టాలి. చల్లారాక పప్పు గుత్తితో మెదపాలి లేదా మిక్సీలో బరకగా వచ్చేట్టు గ్రైండ్ చేసుకోవాలి. అదే కుక్కర్‌లో పప్పుతో పాటు బెల్లం వేసి చిన్న మంట మీద కలుపుతూ ఉడికించాలి. ఇందులో యాలకుల పొడి వేసి, పిండి గట్టి పడుతున్నప్పుడు నెయ్యి వేసి దించాలి. చల్లారాక మనకు కావలసిన సైజులో ఉండలు చుట్టి, తయారుచేసుకున్న పిండిలో ముంచి కాగిన నూనెలో బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

### కేసరి పూర్ణం

**కావలసినవి :** మినపగుండ్లు, బొంబాయి రవ్వ, బెల్లం-1 కప్పు చొప్పున, బియ్యం-ఒకటిన్నర కప్పు, యాలకుల పొడి-చిటికెడు, పచ్చ కర్పూరం- కొద్దిగా, ఉప్పు, నూనె.

**తయారీ :** నాలుగు గంటల పాటు బియ్యం, మినపగుండ్లు నానబెట్టి రుబ్బి, ఉప్పు వేసికలిపి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో నెయ్యి వేసి ఉప్మా రవ్వను సన్న సెగ మీద కమ్మటి వాసన వచ్చే వరకు వేయించాలి. బెల్లం కరిగించి వడపోసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో 2 కప్పుల నీళ్లు పోసి మరగుతున్నప్పుడు వేయించిన ఉప్మా రవ్వ, కరిగించిన బెల్లం వేసి చిన్న మంట మీద ఉడికించాలి. రవ్వ దగ్గరపడ్డాక యాలకుల పొడి, పచ్చకర్పూరం, నెయ్యి వేసి దించాలి. ర్వ కేసరి చల్లబడ్డాక చిన్న ఉండలుగా చేసుకొని పిండిలో ముంచి బంగారు రంగు వచ్చేదాకా వేయించాలి. ❑

## భావోద్వేగాలను అర్థం చేసుకునేలా..

ఎదుటివారి భావోద్వేగాలకు అనుగుణంగా స్పందించడం, మనలోని భావాలను పంచుకోవడం వంటివన్నీ పిల్లలకు చిన్న వయసు నుంచే నేర్పించాలి. అప్పుడే వారు ఆత్మవిశ్వాసంతో నిలబడగలరు. ఆదెలాగంటే...

**అభినందించండి:** పిల్లలు చేసే మంచి పనుల్ని గుర్తించండి. వారిని అభినందించండి. ముఖ్యంగా వాళ్ల ఎదుటివారిపట్ల ఏ కాస్త జాలీ, దయా, ప్రేమా చూపిస్తున్నా వారిని ప్రోత్సహించండి. ఒకవేళ కోపం, ఆసూయలాంటివి ఉంటే వెంటనే తప్పని చెప్పొద్దు. వాటివల్ల వాళ్ల శరీరంలో ఏర్పడుతున్న మార్పుల్ని గమనించమని చెప్పండ. అవి ఎలాంటి చెడుని కలిగిస్తాయో వివరించండి. ఇవన్నీ వారు తమని తాము నియంత్రించుకోవడానికి సాయపడేవే.

**హత్తుకోండి:** ఒక్కోసారి పిల్లలతో గడిపే సమయం ఉండదు. అది వారిలో స్కిన్ హాంగర్‌కి కారణమవ్వొచ్చు. ఈ పరిస్థితి ఉద్వేగాలపై అదుపు కోల్పోయేలా చేస్తుంది. కాబట్టి వయసుతో నిమిత్తం లేకుండా పిల్లలు మూడీగా ఉన్నప్పుడు వారిని దగ్గరకు తీసుకోండి. అభద్రత దూరమవుతుంది.

**ఇవన్నీ ఉండాలి...** పరీక్షా భయం, ఇంకేవైనా కోపతాపాలు ఎక్కువగా ఉన్నప్పుడు



వాటిని తగ్గించేందుకు వారికి కొన్ని అభిరుచుల్ని అలవాటు చేయాలి. సంగీతం వినడం, చిత్రలేఖనం, నడవడం, డైరీ రాయడం ఇవన్నీ అలాంటి అలవాట్లే, వ్యాయామం, యోగా, ధ్యానాన్ని కూడా వాళ్ల జీవితంలో భాగం చేయగలిగితే ఉద్వేగాల విషయంలో పట్టుసాధించినట్లే.

**ప్రత్యేకత గుర్తించండి:** ఇంగ్లీష్, సైన్సుల్లో మీ పాప వెనుకబడి లెక్కల్లో మాత్రం అద్భుతంగా రాణిస్తోందా!చదువుపై ఆసక్తి తగ్గి ఆటలు బాగా ఆడుతోందా! ఆ నైపుణ్యమ ఆమె ప్రత్యేకత దాని గుర్తించి మరింగా ప్రోత్సహించండి. మిగతావాఇపై ఇంకాస్త శ్ర పెట్టి శ్రించేందుకు ఈతం ఇవ్వండి. భావోద్వేగాలు అదుపు తప్పకుండా ఉంటాయి. ఉన్నతంగానూ ఎదగగలుగుతుంది.

# ఫిడే చెస్‌ఛాంపియన్‌గా కార్ల్‌సన్



**బాకు(అజర్‌బైజాన్):** ఫిడే చెస్ ప్రపంచకప్ ఛాంపియన్‌గా ప్రపంచనంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ నిలిచాడు. భారత యువ ఆటగాడు ప్రజ్ఞానంద చివరిలోఒత్తిడికి గురికావడంతో విజేతగా రాణించలేకపోయాడు. ట్రైబ్రేక్‌కువెళ్లిన ఫైనల్‌లో కార్ల్‌సన్ దూకుడు చూపించాడు. తొలి రెండుమొదటి మ్యాచ్‌లోనే విజయం సాధించిన కార్ల్‌సన్ రెండోమ్యాచ్‌లోప్రజ్ఞానందకు అవకాశం ఇవ్వలేదు. దీనితోడ్రాకు ఇద్దరూ అంగీకరించారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలవాలని భావించినప్రజ్ఞానంద రన్నరప్‌గా వెనుదిరిగాడు. విజేతగా నిలిచిన కార్ల్‌సన్‌కు రూ.91 లక్షలు, రన్నరప్ ప్రజ్ఞానంద రూ.66 లక్షల ప్రైజ్‌మనీని సొంతంచేసుకుంటారు. కార్ల్‌సన్‌కి ఇదే తొలి వరల్డ్‌కప్ కావడం గమనార్హం. ఫైనల్‌మ్యాచ్ మొత్తం చివరివరకూ ఉత్కంఠగానే సాగింది. తొలుత తెల్లపావులతో పాడిన ప్రజ్ఞానంద ఆరంభంలో కార్ల్‌సన్‌ను ఒత్తిడికిగురిచేసాడు. అయితే సమయం ముగిసేకొద్దీ కార్ల్‌సన్ తన సీనియారిటీని చూపించాడు. దీనితో ఇదే రౌండ్‌లోరెండోమ్యాచ్‌లో విజయం సాధించి ప్రజ్ఞానంద పుంజుకోవాల్సిన అవసరం వచ్చింది. ఇక రెండోగేమ్‌లో కార్ల్‌సన్ తెల్లపావులు, ప్ర్ఞానంద నల్లపావులతో బరిలోకి దిగారు. అంతకుముందు కార్ల్‌సన్, ప్రజ్ఞానంద మధ్య ఫైనల్‌లో రెండు క్లాసికల్‌గేమ్‌లు డ్రాగా ముగియడంతో ట్రైబ్రేక్లఓభాగంగా ఈరోజు ర్యాపిడ్‌రౌండ్ నిర్వహించారు. తొలిగేమ్ కార్ల్‌సన్ విజేతగా వస్తే రెండోగేమ్‌డ్రాగాముగిసింది. ఒకవేళ రెండోగేమ్ ప్రజ్ఞానంద గెలిస్తే పోరు బ్లిట్జ్‌రౌండ్‌కు వెళ్లేది. కానీ ప్రజ్ఞానంద డ్రాచేసుకోవడంతో కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఇప్పటికే ఐదు పర్యాయాలు వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన 30 ఏళ్లనార్వే గ్రాండ్‌మాస్టర్ కార్ల్‌సన్‌కు కెరీర్‌లో ఇదే తొలి ఫిడే వరల్డ్‌కప్ టైటిల్.అటు గతంలో పలుమార్లు కార్ల్‌సన్‌ను ఆన్‌లైన్‌చెస్‌లో ఓడించిన ప్రజ్ఞానంద ప్రపంచకప్ సమరంలోముఖాముఃపోరులో ఓడించలేకపోయాడు. దీనితో ప్రపంచకప్ గెలవాలన్న కలలు నెరవేర్చుకోలేకపోయాడు.

## మణికట్టు స్పిన్నర్ చాహల్ లేకపోవడం మంచిదే

### పాక్ మాజీ బౌలర్ డానిష్ కనేరియా



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ కోసం టీమిండియాలో మణికట్టు స్పిన్నర్‌యుజ్వేంద్ర చాహల్‌కు స్థానం లభించకపోవడంపై పలువురుమాజీలు విమర్శలు గుప్పిస్తుంటే పాక్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా మాత్రం బిసిసిఐ,సెలక్టర్ల తీరును సమర్థించాడు.

మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ జట్టుకు అవసరమైన సమయంలో రాణిస్తున్నాడని, చాహల్‌ను కాదని సెలక్టర్లు కుల్దీప్‌ను ఎంపికచేసి సరైన నిర్ణయం తీసుకున్నట్లు ఈ మాజి బౌలర్ కనేరియా అన్నాడు.




ఆసియాకప్‌లో మణికట్టు స్పిన్నర్‌ఉ ఎంపికచేయకపోవడమే మంచిదయిందని ఈ లెగ్‌బ్రేక్ స్పిన్నర్ సంచలన వ్యాఖ్యలు చేసాడు. అయితే ఇద్దరు మణికట్టు స్పిన్నర్లకు స్థానంలేదని ఇకపై కుల్‌చా ద్వయాన్ని ఒకేసారి చూడలేమన్నారు. ఆలాగే మాజీ స్పిన్నర్ హర్భజన్, సునీల్ గవాస్కర్‌వంటి దిగ్గజాలు చాహల్‌ను జట్టులోకి తీసుకోకపోవడంపై విమర్శలుచేసారు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో టీమిండియా స్పిన్నర్లలో చాహల్‌కు మించిన మొనగాడులేడని అలాంటిది తనకు జట్టులో చోటు లేకపోవడం ఏంటని బజీ ఫైర్ అయ్యాడు. ఈనేపథ్యంలోకనేరియా సెలక్టర్ల నిర్ణయాన్ని సమర్థిస్తూ వ్యాఖ్యలుచేయడం గమనార్హం.

## ఈఫిల్‌టవర్ వద్ద ఊర్వశి ప్రపంచకప్ ట్రోఫీ ఆవిష్కరణ




**ముంబయి:** క్రికెట్‌ప్రేమికులకుపరిచయం అక్కర్లేని బాలివుడ్ నటి ఊర్వశిరౌతేలా. రిషబ్‌పంత్‌ను నెట్టింట తనదైనశైలిలో ఆటాడుకున్న ఊర్వశి ఇపుడు వరల్డ్‌కప్‌ప్రమోషన్‌లో భాగంగా ట్రోఫీని అన్నిదేశాల్లోను తిప్పుతోంది. తాజాగాఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌కు చేరిన ప్రపంచకప్‌ట్రోఫీని చారిత్రక ఈఫిల్‌టవర్‌ముందు ఊర్వశి ఆవిష్కరించింది.ప్రపంచకప్‌నును విదేశాల్లో ఆవిష్కరించిన తొలినటిగా ఊర్వశి రికార్డుసాధించింది. ఇలా వరల్డ్‌కప్ ట్రోఫీతో ఉన్న ఫోటోలను ఊర్వశి తన సోషల్‌మీడియా ఖాతాల్లో పంచుకుంది. తనకు అవకాశం ఇచ్చిన ఐసిసికి ధన్యవాదాలుతెలిపింది. ప్రపంచకప్ 2023 ట్రోఫీని ఆవిష్కరించిన తొలి యాక్టర్ ప్యారిస్‌లోని ఈఫిల్‌టవర్‌వద్ద థాంక్యూ ఐసిసి అని ఆమె ఫోటోలు షేర్‌చేసింది. ఊర్వశి షేర్‌చేసిన ఫోటోలతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేసారు. నువ్వు భారత్ గర్వించదగ్గ వజ్రానివి అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరయితే ఇప్పటివరకూ నువ్వుషేర్‌చేసిన ఫోటోల్లో ఇదే బెస్ట్ అంటూ మెచ్చుకుంటున్నారు. వరల్డ్‌కప్ ఆవిష్కరించే ఘనత సాధించడంతోనే ఊర్వశి రౌతేలా ఘనత అర్థం అవుతోందని మరికొందరుఫ్యాన్స్ షేర్‌చేసారు.

## యోయోటెస్ట్‌లో కోహ్లీకి మంచి స్కోర్!




**ముంబయి:** ఆసియాకప్ టోర్నీకోసం నిర్వ హించిన యోయో టెస్ట్‌లో మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ మంచి స్కోరు సాధించాడు. టీమిండియాకు మొత్తంగా యోయో టెస్టనిర్వహించారు. ఒకప్పుడు జట్టులోకి ఎంట్రీ కావాలంటే యోయోటెస్టులో బిసిసిఐ నిర్దేశించిన స్కోరును తప్పనిసరిగా సాధించాలి. కానీ ప్రస్తుతం ఈటెస్టుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదర. ఈ టెస్టులు మరీ కఠినంగా ఉన్నాయన్న విమర్శలనేపథ్యంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అయితే ఫిట్‌నెస్‌పరంగా విరాట్‌కోహ్లీ ఎంతో కఠినంగా ఉంటాడు. అందుకే మైదానంలో చిరుతలా కదులుతుంటాడని చెపుతుంటారు. తాజాగా తన యోయోటెస్ట్ ఫలితాలను సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. ఈ టెస్టులో తన స్కోరు 17.2గా వచ్చిందని విరాట్ తెలిపాడు. బిసిసిఐ కనీసం 16.5 పాయింట్లు రావాలని ఆటగాళ్లకు చెపుతోంది. మినీ టోర్నీ సన్నద్ధతకోసం బెంగళూరు క్యాంప్‌కువెళ్లిన ఆటగాళ్లు యోయోటెస్ట్‌ను పాటించారు. ఐర్లాండ్ వెళ్లిన టీమిండియా జట్టు బ్యాటర్లుమినహా ఇతరులంతా జట్టులోకి వస్తారని బిసిసిఐ వెల్లడించింది. ప్రధాన కోచ్‌రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఇతర సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటారని బిసిసిఐ వెల్లడించింది. ఐర్లాండ్ సిరీస్ ఆడిన వారు మినహా ఇతరులంతా ఎన్సీఏకు రావాలని ఆదేశాలు జారీ అయిన సంగతి తెలిసిందే.




## భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వం నిరవధిక రద్దు

**న్యూఢిల్లీ:** రెజ్లింగ్ విభాగంలో ప్రపంచవేదికపై భారత్‌కు షాక్ తగిలింది. భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వాన్ని నిరవధికంగా సస్పెండ్‌చేస్తున్నట్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌ప్రకటించింది. సమాఖ్య ఎన్నికలు నిర్వమించడంలో డబ్ల్యుఎఫ్ఐ విఫలం అయినందుకు ప్రతిగా ఈనిర్ణయం తీసుకున్నట్లు యూడబ్ల్యుడబ్ల్యు వెల్లడించింది. ఈ పరిణామాలతో భారత రెజ్లర్లు రాబోయేప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించేందుకు వీలు ఉండదు. సెప్టెంబరు 16 నుంచి ప్రారంభం అయ్యే ప్రపంచ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారతరెజ్లర్లుత తటస్థ అథ్లెట్లుగా పోటీ పడాల్సి ఉంటుంది. డబ్ల్యుఎఫ్ఐ ఎగ్జిక్యూటివ్ కమిటీకి ఎన్నికలు నిర్వహించనందుకుగాను సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు యుడబ్ల్యుడబ్ల్యు భారత సమాఖ్యకు రాత్రి సమాచారం ఇచ్చిందని భారత ఒలింపిక్‌అసోసియేషన్ ప్రతిని ధులు తెలిపారు. మాజీ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై వమిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలతో డబ్ల్యుఎఫ్ఐ వివాదంలో చిక్కుఉంది. ఈక్రమంలోనే శరణ్‌సింగ్‌ను పదవినుంచి తప్పించాలని ఆందోళనచేయడంతో డబ్ల్యుఎఫ్ఐ ప్యానెల్‌ను ఐఒఎ రద్దుచేసింద.ఇ తర్వాత నిర్వహణబాధ్యతను ఆడ్‌హాక్‌కమిటీకి అప్పగించింది. ఆగస్టు 27న ఈ కమిటీ ఏర్పాటుకాగా అక్కడినుంచి 45 రోజుల్లోగా డబ్ల్యుఎఫ్ఐ ప్యానెల్‌కు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని తేలింది.

దీనిపై ఏప్రిల్ 28న యునైడెట్ వరల్డ్ రెజ్లింగ్ స్పందిస్తూ గడువులోగా ఎన్నికలు పూర్తిచేయాలని లేదంటే సస్పెన్షన్‌వేటు వేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. అయితే అప్పటినుంచి పలుకారణాలతో ఈ ఎన్ని కలు వాయిదాపడుతూ వస్తున్నాయి. చివరిసారిగా ఆగస్టు 12వ తేదీ ఎన్నికలు నిర్వహిస్తామనిప్రకటించగా దానికి ఒకరోజు ముందు పంజాబ్ హరియాణా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. దీనితో ఎన్నికలు మరోసారి వాయిదాప డ్డాయి. ఈ క్రమంలోనే ప్రపంచ రెజ్లింగ్ సంఘం భారత సభ్యత్వంపై వేటువేసింది.

## వన్డేప్రపంచకప్ ధోనీ ఒక్కడివల్లే రాలేదు: గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఒక్కడివల్లనే వన్డేప్రపంచకప్ రాలేదని, జట్టు సమిష్టి ప్రదర్శనతోనే చరిత్రాత్మక విజయం సాధించామని మాజీఓ పెనర్ గౌతమ్‌గంభీర్ స్పష్టంచేసాడు. జట్టులో వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతమాత్రం మంచిదికాదన్నాడు. దురదృష్టంకొద్దీ భారత్ లోజట్టుకంటే వ్యక్తులకే అధికప్రాధాన్యత ఇస్తారని తెలిపాడు. వ్యక్తిపూజ ఎక్కువకావడంతోనే టీమిండియా పదేళ్లుగా ఒక్క ఐసిసి టైటిల్ గెలవలేకపోయిందన్నాడు. జాతీయ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన గంభీర్ 2011 వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టులోప్రతి ఒక్కరూ రాణించారని, కానీ అందరూ ధోనీ కొట్టిన విన్నింగ్ సిక్స్‌గురించేమాట్లాడతారని అసహనం వ్యక్తంచేసాడు. యువరాజ్‌సింగ్‌కు ఇచ్చే క్రెడిట్ ఇవ్వలేదని, జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, మునాఫ్ పటేల్‌ల పరిస్థితికూడా అదేనని చెప్పిన గంభీర్ ఆటోర్నీలో సచిన్ టెండూల్కర్ అత్యధికపరుగులు చేసాడని, దానిగురించి ఎవ్వరూ మాట్లాడరని అన్నాడు. ధోనీ కొట్టిన ఒక సిక్సర్‌గురించే మీడియా మాట్లాడుతందని ఈనేపథ్యంలో జట్టును విస్మరించారన్నారు. ఆనాడు శ్రీలంకతో వాంఖడేలో జరిగిప ఫైనల్‌లో ధోనీ కొట్టిన సిక్స్‌తో టీమిండియా కప్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 50ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 2764 పరుగులుచేసింది.కెప్టెన్ మహేల జయవర్ధనే 88 బంతుల్లో 13 ఫోర్లతో 103 నాటౌట్‌గా నిలిచాడు. లక్ష్యఛేదనలోభారత్ వీరేంద్ర సెహ్వాగ్ ఔట్ అయ్యాడు.సచిన్ టెండూల్కర్ వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. ఈస్థితిలో గౌతమ్ గంభీర్ 122 బంతుల్లో 9 ఫోర్లుతో 97 పరుగులుచేసాడు. ఆనాటి యువప్లేయర్ కోహ్లీతో 35 పరుగులుచేసి ఇన్నింగ్స్‌ను చక్కబరిచాడు. చివరకు 48.2 ఓవర్లలోనే 277/4 స్కోరుతో మ్యాచ్‌ముగించారు.





Scan to Buy or Sell your car now

376 QUALITY CHECK POINTS | VERIFIED CAR HISTORY | UPTO 1 YEAR WARRANTY & 3 FREE SERVICES*

For enquiry, call 1800 102 1800 | Visit www.marutisuzukitruevalue.com

TRUE VALUE CERTIFIED

*Terms and Conditions apply. Black glass shade on the vehicle is due to lighting effect. Cumulative Sales. Creative visualization. Images used are for illustration purposes only. Car colour may vary due to printing on paper.

**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944, 7799787956 | 7799787967 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.